అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
మంగళవారం 17 జనవరి 2023



గ్రంథాలయానికి పూర్వవైభవం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయక భాషా నిలయం గ్రంథాలయంకు పూర్వ వైభవం తెచ్చారని పలువురు తమ అభిప్రాయాన్ని సోమవారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని వరవర రంగనాయక భాషా నిలయం (గ్రంథాలయం)నకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ లీగల్ అడ్వైజర్(రిటైర్డ్) హైదరాబాద్ పొట్ట శేషయ్య గ్రంథాలయమునకు పదివేల రూపాయల విలువ కలిగిన పుస్తకాలను గ్రంథాలయం చైర్మెన్ వట్టికూటి వెంకటేశ్వర్లుకి అందజేశారు. అనంతరం పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోట్టా విజయ్ కిరణ్ కుమార్, దేవాలయం చైర్మెన్ కామిశెట్టి నరసింహారావు, జాబిశెట్టి చంద్రమౌళి, ఇర్ల సీతారాంరెడ్డి , పాపిశెట్టి సత్యం, ఇర్ల నారపరెడ్డి, ఇర్ల గోపిరెడ్డి, కాసాని శ్రీనివాస్‌రావు, జాబి శెట్టి శ్రీనివాసరావు, అంచూరి చిన్న వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలం కుర్మేడు గేట్ చెందిన షెక్ మైబు భార్య ఆకాల మృతి బాధాకరం అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. మైబు స్వగృహంలో ఆమె మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబానికి సంతాపం తెలిపారు. ఆమె మృతి కుటుంబానికి తీరని లోటని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల మైనారిటీ అధ్యక్షులు చాంద్ పాషా,బిఆర్ఎస్ నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్,ఈరటి మల్లేష్,కేతావత్ జగన్,సిమర్ల శ్రీను యాదవ్, మహేష్, తదితరులున్నారు.

ఉదయం 8.45కే కంటి వెలుగు క్యాంపనకు చేరుకోవాలి



మంత్రి హరీశ్‌రావుతో వీడియోకాన్ఫరెన్స్‌లో సూర్యాపేట కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రతిరోజూ ఉదయం 8.45గంటలకే కంటి వెలుగు బృంద సభ్యులు క్యాంపు ప్రదేశానికి చేరుకోవాలని కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు.సోమవారం రాష్ట్ర ఆర్థిక, వైద్యఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుంచి , రాష్ట్ర సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనికుమార్ వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ రిజ్వి, కమిషనర్ శ్వేత హైదరాబాద్ బీఆర్కే భవన్ నుంచి కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన చర్యల పై అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్యాంపులకు అందించిన సామగ్రిని పరిశీలించి సర్దిపై చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో నియోజకవర్గాల వారీగా క్యాంపుల నిర్వహణ షెడ్యూల్ సంబంధిత ప్రజాప్రతినిధులకు ముందుగానే అందజేయాలని సూచించారు. కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా, సిబ్బందికి మంచినీరు, భోజనాలు సరఫరా చేయాలని తెలిపారు.జిల్లాలో కంటి వెలుగు క్యాంపుల షెడ్యూల్ తెలియజేస్తూ అవసరమైన భద్రత కల్పించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో,కుటుంబ సంక్షేమ సంచాలకుడు జి. శ్రీనివాస్, ఎస్పీ రాజేంద్రప్రసాద్, డీఎంహెచ్ఓ కోటాచలం, డీపీఓ యాదయ్య, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను విజయవంతం చేయాలి
ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ తప్పనిసరి
కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

జిల్లాలో ఈ నెల 18 నుండి చేపట్టబోయే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ యస్.మోహన్‌రావుతో కలిసి కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణపై ప్రత్యేక అధికారులు, వైద్యాధికారులతో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొని దిశ నిర్దేశ్యం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంటి వెలుగు నిర్వహణకై జిల్లాలో 50 టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మరో 3 టీంలను బఫర్ రిజర్వ్‌గా అందుబాటులో ఉంచామని తెలిపారు.ఈ నెల 18 నుండి జూన్ 30 వరకు చేపట్టే కంటి వెలుగు కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనల మేరకు మౌలికవసతులు కల్పిస్తామన్నారు.ప్రతి క్యాంప్‌లో ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని,



సమావేశంలో మాట్లాడుతున్న సూర్యాపేట కలెక్టర్..

ఎక్కడికక్కడ సమస్యలు ఉత్పన్నం కాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కంటి వెలుగుపై ముందుగా ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఆహ్వానపత్రాలు, కరపత్రాలు అందచేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.కేంద్రాలలో పరీక్షల కోసం వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదని ఆదిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి టీంలో 8 మంది సభ్యులు ఉంటారన్నారు. గ్రామ స్థాయిలో రోజుకు 125 మంది అలాగే పట్టణాల్లో 160 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పనిదినాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కేంద్రాలు పనిచేస్తాయని తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు



మంత్రి హరీశ్‌రావుతో వీడియోకాన్ఫరెన్స్‌లో నల్లగొండ కలెక్టర్

కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారులు, వైద్యాధికారులు సమన్వయంతో కలసి పనిచేయాలని సూచించారు.ప్రత్యేక అధికారులు కేంద్రాలను ముందుగా తనిఖీ చేసి నివేదికలు అందచేయాలన్నారు.గ్రామ, మున్సిపల్ ప్రాంతాలలో 616 కేంద్రాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం, కోదాడ ఆర్డీఓ కిషోర్‌కుమార్, జిల్లా అధికారులు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండకలెక్టరేట్ : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధుల సహకారంతో విజయవంతంగా అమలు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి టీ. హరీష్‌రావు అన్నారు. మంత్రి సోమవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుంచి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ అంజనీ కుమార్, రాష్ట్ర వైద్యారోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వి కమిషనర్ శ్వేతలు హైదరాబాద్ బీఆర్కె భవన్ నుంచి కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా, అదనపు ఎస్పీ కేఆర్‌కే.ప్రసాద రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. అనిమల్ల కొండల్ రావు, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి, డీఆర్‌డీఓ పీడీ. కాళిందిని, డీపీఓ.విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కంపెనీ వాహనాలు వెళ్లకుండా చర్యలు చేపట్టాలి

●రైతుల ఆధ్వర్యంలో వాహనాలు అడ్డగింత



నవతెలంగాణ-చింతపల్లి

రైతుల భూముల నుంచి ఐఎంఆర్ ఆగ్రోవిట్ కంపనికి అక్రమ దారికి కంపెనీ వాహనాలు వెళ్లకుండా చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఉడుగుంట్ల రాములు డిమాండ్ చేశారు. కంపెనీ దారికి రైతులు కోల్పోయిన భూమికి నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని అన్నారు. సోమవారం చింతపల్లి మండలంలోని పోలేపల్లి గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 240, 224 మధ్య భూములలో రైతుల భూముల రైతులు వెళ్లనికే చేసుకున్నటువంటి దారి నుండి రంగారెడ్డి జిల్లాలో ఉన్న కంపెనీ వాహనాలు ఎలా వెళ్తాయని అసలు రంగారెడ్డి జిల్లాలో ఉన్న కంపెనీకి నల్లగొండ జిల్లా నుండి రహదారి పొలాల నుండి ఎలా వెళ్తారన్నారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, రైతులు తమ పొలాల గుంట వాహనాలు వెళ్లకుండా పండగ పూట అడ్డగించి పోలీస్ స్టేషన్‌లో కంపెనీ యజమానిపై, బండ్లపై కేసు నమోదు చేయమని దరఖాస్తు సమర్పించారు. రైతులకు న్యాయం జరగపోతే కంపెనీ వాహనాలు వెళ్లకుండా చావనైనా చస్తాం కానీ ఇక్కడ నుంచి కంపెనీ వాహనాలు పోనివ్వమని రైతులు హెచ్చరించారు. వృద్ధ రైతులను ఇబ్బంది పెడితే సీపీఐ(ఎం) పక్షాన వారికి అండగా నిలుస్తామని తెలిపారు. ఆయన వెంట రైతులు పడకంటి నారయ్య, పడకంటి బక్కయ్య, పడకంటి వీరమ్మ, పడకంటి యాదయ్య, పడకంటి కృష్ణయ్య, పడకంటి మాదర్, దున్నబాలకృష్ణ, నితిన్ ఉన్నారు.

మంత్రి కేటీఆర్‌కు ట్వీట్

అక్రమంగా రైతుల భూముల నుండి కంపెనీకి వెళ్లే వాహనాలు వెళ్లకుండా ఆపాలని రైతుల ఆవేదన వ్యక్తం చేసినప్పటికీ ఎవరూ పట్టించుకోవడంతో మంత్రి కేటీఆర్‌కు ట్విట్టర్లో వినతిని ట్వీట్ చేసినట్టు రైతులు తెలిపారు.

నవతెలంగాణ దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-డిండి

నవతెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రం డిండి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జరూప్ల లక్ష్మీతిరుపతినాయక్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మ్లాడుతూ నవతెలంగాణ పత్రిక ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొని వచ్చి వాటి పరిష్కారానికి కృషి చేసి ప్రజల మన్ననలు పొందడంలో ముందుంటుందన్నారు. కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల, పేదల అభ్యున్నతికి నవతెలంగాణ పత్రిక నిరంతరం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియార్



నాయకులు ముడావత్ భీముడు నాయక్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ గిరిష్ యాదవ్, కేతావత్ గణేష్, వాల్ సింగ్ నాయక్, జైపాల్ నాయక్ తధితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబసభ్యులకు బియ్యం అందజేత

నవతెలంగాణ-నూతనకల్



మండలపరిధిలోని వెంకేపెల్లి గ్రామానికి చెందిన కూడలి మరియమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.సోమవారం తుంగతుర్తి శాసనసభ సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశాలనుసారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజుల తిరుమలరావు, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించి ఒక క్వింటా బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాతంగి సోమనరసమ్మ ఎల్లయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు కుంట మోహన్ రెడ్డి రైతు సమన్వయ అధ్యక్షులు తీపిరెడ్డి ఆదిరెడ్డి,మిర్యాల చిరంజీవి, పాల్వాయి నాగేశ్, వార్డు సభ్యులు మిర్యాల ప్రవీణ్,మిర్యాల అంబేద్కర్, నేటిగోపి, మర్రి ప్రభాకర్, యూత్ నాయకులు వెంకటరాములు,నరేష్, శ్రీను,నాగరాజు, నాగార్జున్,సందీప్, గణేష్, కృష్ణసాగర్, బాలయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వికలాంగుడైనా ఉద్యోగం సాధించడం అభినందనీయం

● ఎక్సైజ్ సీఐలు బిక్కి గురువయ్య, ఓంకార్

నవతెలంగాణ-నూతనకల్



మండలపరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన పులుసు ఉదయ్ దివ్యాంగుడై కనీసం నడవలేని స్థితిలో ఉన్నా కూడా మనోధైర్యంతో కోర్టు జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించడం పట్ల అ గ్రామానికి చెందిన సీఐలు బిక్కి గురవయ్య, ఓంకార్ లు సోమవారం సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యను అభ్యసించి సివిల్ సర్వీస్ స్థాయిలో ఉద్యోగం సాధించాలని లక్ష్యంతో అతను కొంత కాలం కిందతన తల్లి అనారోగ్యంతో మృతి చెందడం, కడు పేదరికమైన జీవనం కొనసాగిస్తూ ఆర్థిక పరిస్థితులు వంటి అనేక సమస్యలు ఎదురైనప్పటికీ ఎలాంటి మనో ధైర్యాన్ని కోల్పోకుండా ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉద్యోగాన్ని సాధించి యువతకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు విద్యార్థి యువకులు లక్ష్యాన్ని సాధించడంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైన లక్ష్యసాధన కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చిల్పకుంట్ల మిత్రమండలి బత్తుల మారయ్య, కందాల శంకర్‌రెడ్డి, పులుసు సత్తయ్య, సంజీవరెడ్డి, అంజపల్లి లక్ష్మయ్య,బొజ్జ శ్రీను, పోలేపాక నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలను సందర్శించిన శివస్వాములు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మకరసంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మండలకేంద్రానికి చెందిన శివ స్వాములు సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలంలోని ప్రాముఖ్య పుణ్యక్షేత్రమైన శ్రీ సూర్యనారాయణ దేవస్థానం, జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గకేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఆలయం, లక్ష్మీనర్సింహస్వామి ఆలయాలను సందర్శించారు.ఆలయ వేదపండితులు వారికి సధారంగా స్వాగతం తెలిపి గోత్రనామాలతో అర్చనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శివస్వాములు గణపురం ఇంద్రదాసు, చింతపండు వెంకటేశ్, యేలుగల కుమారస్వామి, బొడ్డు రమేష్,కొప్పు ఉమేష్, గంజి వెంకటేష్, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

కూరెళ్ల విఠలాచార్య ఇంట్లో అగ్నిప్రమాదం

బట్టలు, నిత్యావసర వస్తువులు దగ్ధం

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని వెల్లంకి గ్రామంలో ప్రముఖ సాహితీవేత్త, డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య నివాస గృహంలో సోమవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ ఏర్పడి ఇంట్లోనే బట్టలు, నిత్యావసర వస్తువులు, బీరువా బీరువాలోని వస్తువులు, ఫర్నీచర్ పూర్తిగా కాలీ బూడిదయ్యాయి.ఈ ఇంటికి ఆనుకొనే అత్యంత విలువైన వేలాది గ్రంథాలు ఆచార్య కూరెళ్ళ విఠలాచార్య గ్రంథాలయంలో ఉండడం అందరూ భయభ్రాంతులకు లోనయ్యారు.అగ్నిప్రమాద విషయాన్ని తెలుసుకొని గ్రామస్తులు, సిబ్బంది మంటలు విస్తరించకుండా అందరూ కలిసి మంటలు ఆర్పివేశారు.

వందే భారత్ రైలులో ప్రయాణించిన స్థానికులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వరకు ప్రవేశపెట్టిన వందేభారత్ రైలులో మండలకేంద్రానికి చెందిన బందెల సుభాష్, తునికి దశరథ ,వడ్డేమాన్ కిషన్ సోమవారం వరంగల్ వరకు ప్రయాణించి వారి చక్కని అనుభూతిని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందే భారత్ రైలు సాంకేతికపరంగా, మెరుగైన సౌకర్యాలలో ప్రయాణికులకు అనుగుణంగా ఉందని చెప్పారు.దేశాభివృద్ధిలో సాంకేతికంగా ఎంతో ముందుకు పోతుందన్నారు.వేగవంతమైన నేటి ప్రజా జీవితంలో సమయం ఎంతో విలువైనదన్నారు.సమయాన్ని ఆదా చేసే విధంగా ఈ రైలు వేగంగా గమ్యస్థానం చేరుకునేలా రూపొందించడం హర్షించదగిన విషయమని పేర్కొన్నారు. రైలులో విలాసవంతమైన విశాలమైన సీట్లు,ఎల్ఈడీ స్క్రీన్, ప్రయాణించే వారికి రైలు సిబ్బందితో రిజర్వేషన్ చేసుకున్న సీటు వరకు, టీ స్నాక్ భోజనం ఉచితంగా అందించబడుతున్నాయని వివరించారు.సెన్సార్ డోర్లు ఎంతో శుభ్రమైన టాయిలెట్లు, తదుపరి వచ్చే స్టేషన్ వివరాలు తెలిపే విధంగా ఇంకా ఎన్నో సౌకర్యాలు ఉన్నాయన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య పరుగులు పెడుతున్న ఈ రైలును ప్రజలందరూ ఉపయోగించుకోవాలని, ఎంతో ఆధునికంగా రూపొందించిన ఈ రైలు సాంకేతిక నిపుణులకు ప్రజల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన మోడీ ప్రభుత్వాన్ని కృతజ్ఞతలు తెలిపారు.

కొడుకు రాకతో కొత్త పండుగ

నవతెలంగాణ-ఆలేరురూరల్



ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయిన కన్న కొడుకు కోసం అక్కడ ఇక్కడ వెతుకుతూ రెండేండ్లు వెతికినా జాడ తెలియకపోవడంతో కన్నపేగు ఊరుకోలేక అకాచులయ్యారు.చివరకు 14 ఏండ్ల తర్వాత భోగి పండుగ రోజున కన్న కొడుకు ఇంటికి చేరడంతో వారింట్లో కొత్త పండుగ సందడి నెలకొంది.తల్లిదండ్రులు, తోబుట్టులు, స్నేహితులు ఆనందానికి హద్దు లేకుండా పోయింది.ఆలేరు మండలం మందనపల్లి గ్రామానికి చెందిన నారి హేమంత్‌కుమార్‌కు ఆరేండ్ల వయస్సులో పోలియో సోకింది. రెండు కాళ్లు పూర్తిగా చచ్చు బడిపోయాయి.అట్లయినా డిగ్రీ పూర్తి చేశాడు. అప్పట్లో వరంగల్ జిల్లా వికలాంగుల సంఘంలో పనిచేశాడు. డిగ్రీ పూర్తయిన హేమంత్ 2009 సంవత్సరంలో ఇంటి నుంచి వెళ్లిపోయాడు.తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు రెండేండ్ల పాటు వివిధ ప్రాంతాలు తిరిగారు.ఎంతకీ జాడ తెలియకపోవడంతో కన్నీటిని దిగమింగుకొని జీవనం సాగిస్తున్నారు.ఇంట్లో నుంచి వెళ్లిపోయిన హేమంతు హైదరాబాద్ తర్వాత వివిధ ప్రాంతాల్లో తిరిగి ఆరేండ్ల కింద ఖమ్మం జిల్లా మధిరలో ఒక అనాథాశ్రమంలో చేరాడు. కొన్ని నెలల కింద ఆశ్రమ నిర్వహణ బాధ్యతలు తీసుకున్నాడు.వికలాంగుల సంఘానికి చెందిన ఒక వాట్సాప్ గ్రూపులో హేమంత్ సభ్యుడిగా ఉన్నాడు.వరంగల్‌కు చెందిన హేమంత్ కుటుంబ బంధువులు అదే గ్రూపులో ఉన్నారు.పది రోజుల కిందట జరిగిన ఫొటోలను హేమంత్ వాట్సాప్‌లో షేర్ చేశాడు.ఫొటోలో ఉన్న వారిలో హేమంత్ ఉన్నట్లు గుర్తించిన బంధువులు అతని తల్లిదండ్రులకు సమాచారం తెలిపారు పోలీసు సహాయంతో హేమంత్ చరవాణి నెంబర్‌ను డ్రాప్ చేసి హేమంత్ మధిరలో ఉన్నట్టు గుర్తించారు.ఈ క్రమంలో భోగి పండుగ రోజున తల్లిదండ్రుల వద్దకు వచ్చాడు. విషయం తెలవగానే బంధువులు స్నేహితులు ఇంటికి వచ్చారు.వచ్చిన సందర్భంగా స్నేహితులు భోగి పండుగ రోజు కేకు కట్ చేసి నిజమైన పండుగ ఇప్పుడని గుర్తించారు.అడ్రస్ లేకుండా పోయిన హేమంత్ దొరకడంతో గ్రామంలో సంతోష ఛాయలు వెల్లిబుచ్చాయి.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఆండాలు రాములు, సర్పంచ్ పండరి,పాలసెంటర్ మాజీ చైర్మెన్ నారి వీరస్వామి, ఉపేష్, ఉప్పలయ్య, సంపత్, మల్లయ్య, చంద్రశేఖర్, శ్రీనివాస్, రామచందర్, ఉప్పలయ్య, భాస్కర్ ఉన్నారు.

రజక సంఘం నూతన అధ్యక్షునిగా గణేష్ ఎన్నిక

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని మర్యాల గ్రామంలో సోమవారం రజక సంఘం నూతన అధ్యక్షులుగా తూముకుంట గణేష్, ఉపాధ్యక్షుడిగా వడ్లకొండ రమేష్‌ను ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శి వడ్లకొండ అనిల్, కార్యదర్శి తూముకుంట సాయి,కోశాధికారి తూముకుంట భాస్కర్, సలహాదారులు, వడ్లకొండ చంద్రయ్య,తూముకుంటనర్సింహులు, మధు, సుదర్శన్‌ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో కులవృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న రజక కుటుంబాలు అధ్వానస్థితిలో ఉన్నాయని రజక కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే తెలంగాణ ప్రభుత్వం తక్షణమే రజక సంఘాలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తూముకుంట నాగులు, కేశనాగులు, రమేష్, వడ్లకొండ శ్రీకాంత్, వినోద్‌కుమార్, వెంకటేష్, భిక్షపతి, చంద్రయ్య,బాబు, మురళి, శేఖర్, సంజ్, ఈశ్వర్, వినయ్, ఉపేందర్, రామ్‌లక్ష్మణ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

స్నేహయూత్ అధ్యక్షునిగా శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలంలోని నాగారంలో సోమవారం స్నేహ యూత్ సభ్యులు ఎన్నికలు నిర్వహించారు.అధ్యక్షునిగా వంగాల శ్రీనివాస్‌గౌడ్‌ను,ఉపాధ్యక్షులుగా ఎండి ఖలీమ్ ,అల్లి మహేష్,ఎగ్గే మల్లేశం,ప్రధాన కార్యదర్శిగా సైదులు, సహాయకార్యదర్శిగా బర్ల గణేష్, ప్రచార కార్యదర్శిగా తాళ్ల మహేష్, కోశాధికారిగా శివకుమార్, మీడియా ఆర్గనైజరుగా సత్యంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నేత కార్మికుని పాడే మోసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పట్టణకేంద్రంలోని, క్రాంతినగర్ కాలనీకి చెందిన చేనేత కార్మికుడు చింతకిందిసత్యనారాయణ ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా గుండెపోటు రావడంతో మృతి చెందడం జరిగింది. చింతకింది సత్యనారాయణ భౌతికదేహంపై పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పద్మశ్రీ అవార్డ్ గ్రహీత చింతకింది మల్లేశం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ ప్రభుత్వపరంగా చేనేత కార్మికునికి వచ్చే రాయితీలు చేనేత బీమాగాని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ శ్రమ్ కార్డు ద్వారా వచ్చే బీమాగాని లబ్దిదారునికి వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.అనంతరం ఆలేరు పట్టణ కేంద్రంలో జరిగిన సత్యనారాయణ అంతిమయాత్రలో పాల్గొని, పాడే మోసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు,చేనేత కార్మికులు పద్మశాలి వంశీయులు తదితరులు పాల్గొన్నారు.

వస్త్రాలంకరణ మహోత్సవంలో మోహన్‌నాయక్

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ హిల్ కాలనీలో మాల మహానాడు టౌన్ ప్రెసిడెంట్ సాగర్ బాబు నాగమణి దంపతుల మేనకోడలైన చిన్నారి సుస్మిత నూతన పట్టువస్త్రలంకరణ మహోత్సవంలో ఆల్ ఇండియా బంజర సేవా సంఘం సాగర్ పట్టణ అధ్యక్షుడు రమావత్ మోహన్‌నాయక్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ వేడుకలో వీరి వెంట మూడో వార్డు అధ్యక్షుడు ఊర శ్రీనివాస్, మాల మహానాడు టౌన్ సెక్రెటరీ విజయ్, సుధాకర్, మేరీ, కోటమ్మ, భారతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులతో ముచ్చటించిన ఎమ్మెల్యే పైళ్ల

నవతెలంగాణ-మోటకొండూర్



మండలంలోని తన సొంత గ్రామమైన కదిరేనిగూడెంలో సంక్రాంతి పండుగ రోజున గ్రామసర్పంచ్ వేముల పాండుతో కలిసి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గ్రామంలో తిరుగుతూ ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.బైక్‌పై తిరుగుతూ అందర్నీ మందలిస్తూ గ్రామమంతా కలియతిరిగారు.

చందుపట్లలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామంలో 2002-2003 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా పాఠశాల రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పుండరీకం, ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, ప్రవీణ్ కుమార్, బాలరాజు, దశరథరెడ్డి, యాదగిరిలు హాజరై, మాట్లాడారు.విద్యార్థి దశలో విద్యార్థులు చేసిన చిలిపి పనులను, అల్లరి చిల్లరిచేష్టలను నెమరేసుకున్నారు.విద్యార్థి దశలో పరీక్ష రాసే సందర్భంలో ఉపాధ్యాయులు వ్యవహరించిన తీరు, విద్యార్థులు అనుసరించిన తీరును గుర్తు చేసుకున్నారు.గత కాలంలో ఉపాధ్యాయులు అంటే భయం భక్తి ఉండేదని, వారి సహకారంతోనే సమాజంలో గౌరవంగా బతుకుతున్నామని విద్యార్థులు గర్వంగా తెలిపారు.ప్రస్తుత సమాజంలో గౌరవం, భక్తి పోయి కార్పొరేట్ విద్య, డబ్బుల కోసం పనిచేస్తుందని అభిప్రాయపడ్డారు.ఏదిఏమైనా గతంలో చదువుకున్న విద్యార్థులు అందరూ ఒకే వేదిక వద్ద కలుసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.విద్యార్థులు ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాక వెంకటేష్‌యాదవ్, ఎం.కృష్ణ, బాలకృష్ణ, చిన్నం వెంకటేష్, సునీత, లక్ష్మీ, శ్రీలత, రాజిరెడ్డి, తంగళ్ళపల్లి వెంకటేష్ , విద్యార్థులు పాల్గొన్నారు.

చెరుకుపల్లిని మండలం చేయాలి

నవతెలంగాణ-డిండి



దేవరకొండ నియోజకవర్గం డిండి మండలంలోని చెరుకుపల్లి గ్రామాన్ని మండలం చేయాలని కోరుతూ గత రెండు రోజులుగా చెరుకుపల్లి మండల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. రిలే నిరాహార దీక్ష 2వ రోజు సోమవారం ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ డిండి మండల కేంద్రం నల్గొండ జిల్లాకు, మండలంలోని గ్రామాలకు దూరంగా ఉన్నందున ప్రభుత్వ కార్యాలయాలకు రావాలంటే అసౌకర్యంగా ఉందన్నారు. ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. చెరుకుపల్లిని మండలం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి మండల సాధన సమితి నాయకులు అడపాల రాంరెడ్డి, కర్నాటి సందీప్‌రెడ్డి, విష్ణు, జంగయ్య, వెంకన్న, జిలాని, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల క్యాలెండర్ అవిష్కరణ

నవతెలంగాణ-మునగాల



మండలంలోని నర్సింహులగూడెం అమరవీరులు ముదిరెడ్డి ఆదిరెడ్డి, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొంత శ్రీనివాస్ రెడ్డి, జూలకంటి పులీందర్ రెడ్డి, పేరుతో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం సీపీఐ(ఎం) నాయకులు మాదాపూర్ హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు పిడమర్తి అబ్రహం లింకన్ మాట్లాడుతూ ప్రజల కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిడమర్తి దానేలు, కిన్నెర రామారావు, మల్లయ్య, కూలికపంగు వెంకట్ రాములు, నాగశ్రీ, దేవకర్ణ, సంతోష, పుల్లమ్మ, సాహన్ కాస్ట్రో పాల్గొన్నారు.

పాడి రైతులకు పాలబిందెలు పంపిణీ

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలోని పాడి రైతులకు కనుమ పండుగ సందర్భంగా శ్రీలక్ష్మీ తిరుపతమ్మ పాలకేంద్రం నిర్వాహకులు నర్సింగ్ వెంకటేశ్వర్లుగౌడ్ పదివేల రూపాయలు విలువగల 70 పాల బిందెలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువులను పూజించే ఈ కనుమ పండుగ పాడి రైతుల, గ్రామ ప్రజల జీవితాలలో సిరిసంపదలతో పాటు సుఖ సంతోషాలు మధుర అనుభవాలతో వారి జీవితాలు నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీత జ్యోతి రామారావు, ఎంపీటీసీ మున్నీసా బేగం, చాందిమియా, బీఎస్పీ రాష్ట్ర నాయకులు దాసరి శ్రీనివాస్ యాదవ్, ఆకారపు నరసింహచారి, గుండు శ్రీను, నర్సింగ్ అంజయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, దాసరి వెంకటేశ్వర్లు, అప్పయ్యచారి, వేల్పుల తిరుపతమ్మ, గుండు సైదులు, కాత్రేవుల లింగయ్య, పలువురు పాడి రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

క్రీడల్లో నైపుణ్యం సాధించాలి

నిడమనూరు : క్రీడల్లో నైపుణ్యం సాధించినప్పుడు విజయ తీరాలకు వెళ్తారని పటాన్ చెరువు సీఐ నూకల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రమస్తుడు పటాన్ చెరువు సీఐ వేణుగోపాల్‌రెడ్డి నిడమనూరు, త్రిపురారం మండలాల పరిధిలో ఉన్న కన్నేకల్ నారమ్మగూడెం, గారకుంట పాలెం, కామారెడ్డి గూడెం, బొజ్జికల్ పెద్ద దేవులపల్లి గ్రామాలకు చెందిన క్రీడాకారులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేటి యువత తాము ఎంచుకునే రంగాల్లో కష్ట పడి విజయాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేశ శంకర్, ఎంపీటీసీ మంజుల శ్రీను, కొఅప్షన్ సభ్యులు షేక్ సలీం, గండికోట యాదగిరి, సయ్యద్ జాన్, గజ్జి శ్రీను, నేతాపురం ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, నయీం బాషా ఇబ్రహీం తదితులున్నారు.

యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా నర్రా శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



జనవరి 13, 14 తేదీలలో హైదరాబాదులో యూటీఎఫ్ ఐదవ రాష్ట్ర మహాసభలలో మండలంలోని లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్రా శేఖర్‌రెడ్డి యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. శేఖర్‌రెడ్డి ఎన్నిక పట్ల మండల అధ్యక్షులు ఎస్.భాను ప్రకాష్, ప్రధాన కార్యదర్శి కే.వెంకన్న, మండల ఆఫీస్ బేరర్స్ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

కల్తీ ఆహారం విక్రయిస్తే కఠినచర్యలు

- యాదాద్రి జోన్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి

నవతెలంగాణ-నల్లగొండ



ఎవరైనా కల్తీ ఆహార పదార్థాలను విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని యాదాద్రి జోన్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వీ.జ్యోతిర్మయి హెచ్చరించారు. ఫిర్యాదు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రముఖ హోటల్లో జిల్లా ఇన్‌చార్జి ఫుడ్ ఇన్స్పెక్టర్ పీ. స్వాతితో తనిఖీలు నిర్వహించి అందులో అనుమానిత ఆహార శాంపిళ్లను సేకరించి నోటీసులు జారీ చేశారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల హామీలు అమలు చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మర్రిగూడ



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం మర్రిగూడ మండలంలోని కొండూరు గ్రామంలో ప్రజాసంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర చట్టం పార్లమెంటులో ప్రవేశపెట్టాలని, ఏకకాలంలో రుణమాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని కోరారు. రైతులకు వడ్డీ భారాన్ని తగ్గించి రైతు ఆత్మహత్యల నివారణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న రైతుబంధు మొత్తాన్ని రైతుల ఖాతాలో జమ చేయాలని తెలిపారు. పత్తి ధరను క్వింటాకు పదివేల రూపాయల చొప్పున చెల్లించాలని, ధరణి సమస్యలు పరిష్కరించాలని, 57 సంవత్సరాల నిండిన రైతుకు పెన్షన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. చర్లగూడెం భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి, ముంపు గ్రామాలకు స్పెషల్ ప్యాకేజీ ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కొట్టం యాదయ్య, ఉప్పునూతల వెంకటయ్య, మోకురోజు బిక్షపమ్మ, శీను, శేఖర్, గడగోటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు స్వచ్ఛందంగా రావాలి

నవతెలంగాణ-చిట్యాల



ఈ నెల 18వ తేదీన ఖమ్మంలో భారీ ఎత్తున నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం నాంపల్లి మండలానికి వెళుతూ మార్గమధ్యంలో చిట్యాల మండలంలోని పేరేపల్లి గ్రామంలో ఆయన కాసేపు ఆగి గ్రామంలోని యువకులతో మాట్లాడారు. ఖమ్మం సభకు బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు స్వచ్ఛందంగా తమ సొంత వాహనాలలో రావాలని కోరారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు యువకులు తోడ్పాటు అందించాలని, ఆయన చేసే అభివృద్ధి పనులలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ సర్పంచ్ కొలను సతీష్‌గౌడ్, నాయకులు కొలను వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు' ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-నల్లగొండ



ఈనెల 18 నుండి ప్రారంభం కానున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం పరిశీలించారు. నల్లగొండ పట్టణంలోని వార్డు నెంబర్ 42 లో గల ఐఎంఏ భవనంలో ఏర్పాటు చేయనున్న శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్త, డీఎంహెచ్ఓ కొండలరావు, మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి, అడిషనల్ డీఎంహెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ డీఈ అశోక్, ఏసీబీ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్‌లు ముర్తుజ, శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నిగ్ధా, తదితరులు పాల్గొన్నారు.

మహిళలను చైతన్యపరచడం కోసమే ముగ్గులపోటీలు

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా చైతన్య పరచడం కోసమే ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్టు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రామోజు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఔరవాణి గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం సీపీఐ(ఎం), ఐద్వా, కల్లుగీత, రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలను ఆ గ్రామ ఎంపీటీసీ జయలక్ష్మి రామోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామంలోని యువతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల రంగవల్లికలు వేసి పోటీపడ్డారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు ఆ గ్రామ మాజీ సర్పంచ్ బైరు మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారులు మొదటి బహుమతి రూ.1,016 , రెండో బహుమతి 516, మూడో బహుమతి 216 రూపాయలు అందజేయగా ఆ గ్రామానికి చెందిన ఎక్కురి ఈదయ్య జ్ఞాపకార్థం ఆమె సతీమణి లక్ష్మమ్మ పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, ఆ గ్రామ కార్యదర్శి కల్లూరి కంఠమహేశ్వరం, వార్డు సభ్యులు రవికుమార్ మహిళలు, యువతులు పాల్గొన్నారు.

గుడిసెకు నిప్పు పెట్టిన దుండగులు

- పీఏసీఎస్ చైర్మెన్ వెంకట్‌రెడ్డి తోటలో ఘటన
- కాలిపోయిన 10 కుర్చీలు, టేబుళ్లు ఫ్యాన్లు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని నాయినవాని కుంట గ్రామంలో హైదరాబాద్ నాగార్జునసాగర్ జాతీయ రహదారి సమీపంలో మండల పీఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి ఫామ్ హౌస్‌లోని బత్తాయి తోటలో ఈ నెల 14 రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గుడిసెను దహనం చేశారు. ఆ సమయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్ర ప్రాంతానికి వెళ్లారు. ఇదే అదునుగా చేసుకొని గుర్తు తెలియని వ్యక్తులు తోటలో ఉన్న గుడిసెకు నిప్పంటించారు దాంతో పెద్దగా మంటలు లేవడంతో ఫోన్ ద్వారా వెంకట్‌రెడ్డికి సమాచారం ఇచ్చారు. వెంటనే ఈ విషయం ఎస్ఐ పరమేష్‌కు తెలపడంతో ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలు ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో గుడిసెలో ఉన్న 10 కుర్చీలు, రెండు ఫ్యాన్లు, రెండు డ్రమ్ములు, రెండు టేబుళు ఇతర సామాగ్రి కాలిపోయి బూడిదయ్యాయి. గతంలో ఇదే గుడిసెలో రెండు ఫ్యాన్లు ఇతర కరెంట్ సామాన్లు అపహరణకు గురయ్యాయని బాధితుడు తెలిపారు. ఎవరో కావాలని ఇదంతా చేస్తున్నట్లు ఈ విషయమై పోలీస్ వారికి పిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

స్నేహితులు చూపించిన ఔదార్యం మరువలేనిది

మాజీ మంత్రి జానారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



తన విద్యార్థి, రాజకీయ జీవితంలో స్నేహితులు చూపించిన ఔదార్యం ఎన్ని జన్మలెత్తినా మరువనని మాజీ మంత్రి, కాంగ్రెస్ లీడర్ కుందూరు జానారెడ్డి అన్నారు. బృందావన్ గార్డెన్స్‌లో ఆదివారం జరిగిన 60 వసంతాల స్నేహ వేదిక కార్యక్రమంలో మాజీ మంత్రి జానారెడ్డి పాల్గొన్నారు. ముందుగా 1959-65 నాటి విద్యార్థి, రాజకీయ స్నేహ మిత్రుల స్మృతులను ఈ సందర్భంగా జానారెడ్డి నెమరు వేసుకున్నారు. 1965 నాటికి పెస్ఎస్సీ బ్యాచ్ స్నేహితులతో జానారెడ్డి సుమారు ఐదు గంటల పాటు ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయన మిత్రులైన ముడుంబై రామానుజాచార్యులు, సీడీ.రవికుమార్, పీ.సుబ్బారావు, చెన్నూరి రంగారావు, పీ.రాములు, లచ్చయ్య,ప్రేమయ్య, బి.సుదర్శన్, సిహెచ్. శ్రీనయ్య,కె ఇంద్రసేనారెడ్డి, జొన్నలగడ్డరంగారెడ్డి, మట్టా రెడ్డి ,పూర్ణచంద్రారెడ్డిలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ...తాను విద్యాభ్యాసం పూర్తి చేసి రాజకీయాల్లో ఓనామాలు నేర్చుకున్న సమయంలో తన మిత్ర బృందం నాకు ఎన్నో విధాలుగా చేదోడు వాదోడుగా ఉంటూ నన్ను ఇంత స్థాయికి రావడానికి మూలకారకుయ్యారన్నారు. అదేవిధంగా మాజీ జడ్పీ చైర్మెన్ సీడీ. రవికుమార్ మాట్లాడుతూ...తాను విద్యార్థి దశలో ఉన్న సమయంలో మిత్రులతో ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా పనిచేసేవాడినని చెన్నారెడ్డి పీరియడ్లో, తదుపరి పీరియడ్లో తెలంగాణ పోరాటానికి అనుకూలంగా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు చేశామని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమ గురువుగారైన పీ. సుబ్బారావుని సత్కరించారు.

దర్గా అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



భవిష్యత్తులో దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మునుగోడు రోడ్డు హజ్రత్ సయ్యద్ షావలి సయ్యద్ సాబ్ దర్గా ఉత్సవాల చివరి రోజు సందర్భంగా ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు సయ్యద్ జాఫర్, బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ మసియుద్దీన్, ఆల్ మైనార్టీస్ ఎంప్లాయిస్ జిల్లా సెక్రటరీ ఎంఏ నజీర్, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్, పార్టీ నాయకులు కౌన్సిలర్స్ పూజిత శ్రీను, యడ్ల శ్రీను, జమాల్ ఖాద్రి, షేక్ అహ్మద్, ఎస్సే షేక్ భాషా ఖాన్, సయ్యద్ మజీద్, ఎండీ. వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్ : మండలంలోని నోముల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దిండుగాల చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని పార్టీ రాష్ట్ర నాయకులు యాతాకుల అంజయ్య, నక్కరామనేష్ ముదిరాజ్ సందర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట టీడీపీ నాయకులు ఉన్నారు.

సదరన్ పరీక్షలకు హాజరు కావాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సదరం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న శారీరక అంగవైకల్యం కలవారు మీసేవ స్లాట్ బుకింగ్‌లో సూచించిన విధంగా ఈనెల 19, 24, 31వ తేదీలలో రసీదులో సూచించిన సమయానికి జిల్లా ఆస్పత్రి నల్లగొండలో నిర్వహించే వైద్య నిర్ధారణ పరీక్షకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



అందుల పాఠశాలను తనిఖీ చేసిన ఆర్డీవో

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నల్లగొండ ఆర్డీవో జయ చంద్రరెడ్డి సోమవారం అంధుల పాఠశాలని తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులు ఎంతమంది ఉన్నా విద్య సంవత్సరం మధ్యలో పాఠశాలను మూసి వేయవద్దని ఈ సందర్భంగా నిర్వాహకులకు సూచించారు. పాఠశాలను యధావిధిగా ఏప్రిల్ 2023 వరకు కొనసాగించాలని ఆదేశించారు.

పలువురికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణం ఈదులగూడకు చెందిన బోయనపల్లి సింహాద్రిరావు (89) ఆదివారం ఉదయం మరణించారు. విషయం తెలుసుకున్నశాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహ రెడ్డితో కలిసి సింహాద్రి నివాసానికి చేరుకొని ఆయన మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామ కో ఆప్షన్ సభ్యులు మేడ జితేందర్‌రెడ్డిని పరామర్శించారు. ఇటీవలే జితేందర్ రెడ్డి తల్లి మేడ సుదేష్ణమ్మ మరణించారు. ఆయన వెంట నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పాక్స్ చైర్మెన్ జేర్రిపోతుల రాములుగౌడ్, బీఆర్ఎస్ నాయకులు మన్నెం లింగారెడ్డి, రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



మాయావతి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని అక్కనపల్లి, ఎల్లారెడ్డిగూడెంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి ఆదిమల్ల గోవర్ధన్, నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రియదర్శిని మేడి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నాయకులు మేడి వాసుదేవ్, మేడి అశోక్, కత్తుల దాసు, నారపాక రాజు, సిరిపంగి దిలీప్, పాలె మహేష్, మేడి రామలింగయ్య, మేడి బాలస్వామి, మేడి కిరణ్, దండు ప్రసాద్, దండు ప్రశాంత్, దాసరపు రమేష్, దండు కిరణ్ తదితరులున్నారు.

మందకృష్ణ మాదిగ రాక

నవతెలంగాణ-చిట్యాలటౌన్




చిట్యాల పట్టణ కేంద్రంలో సోమవారం ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఎంఎస్‌పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి శంకర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఎస్పీ జిల్లా ఇన్చార్జ్ అడెపు నాగార్జున అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కందుకూరు సోమన్న మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్లో చట్టబద్ధత కల్పించడానికి మహాజననేత మందకృష్ణ మాదిగ ఈనెల 19న చిట్యాల లో జరుగు ఉమ్మడి నల్లగొండ జిల్లా సమావేశానికి హాజరవుతున్నారని, జిల్లా నలుమూల నుండి ఎంఎస్పి, ఎంఆర్ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సమన విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ సూర్యాపేట జిల్లా ఇన్చార్జ్ యాతాకుల రాజన్న మాదిగ, నలగొండ జిల్లా ఇన్చార్జి బోడ సునీల్ మాదిగ, కో ఇన్చార్జ్ ఎరిగి శ్రీశైలం మాదిగ, గట్టు మల్లయ్య బుజ్జా సైదులు, జీడిమెట్ల రవీందర్, ఎర్ర సారి గోపాల్, పెరిక లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ కంటి పరీక్ష అవసరం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18 నుండి ప్రారంభిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి వార్డు నుండి 18 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు, కళ్లద్దాలు పొందాలని మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి అన్నారు. సోమవారం మున్సిపల్ సమావేశం మందిరంలో ఆశా కార్యకర్తలు, ఆర్పీలు, వార్డ్ ఆఫీసర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 18 న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన అనంతరం 19న నల్గొండ మున్సిపాలిటీలో కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు. వందరోజుల కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. పట్టణంలో ఉన్న 48 వార్డులలో కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయని పేర్కొన్నారు. ప్రతి వార్డులో 10 రోజుల కార్యక్రమం ఉంటుందని, ప్రతిరోజు 150 మందికి స్క్రీనింగ్ చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిర్ణయించినట్లు తెలిపారు. నల్లగొండ పట్టణంలో కార్యక్రమం 19వ తేదీన ప్రారంభమై జూన్ 27వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం గురించి మరోసారి సమావేశం నిర్వహించి కార్యక్రమం విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాములు, డీఈ అశోక్, ఏసీపీ ప్రసాద్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం


నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని కడపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మచ్చ సోమయ్య అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం దశదినకర్మ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ సోమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బాక యాదగిరి రెడ్డి, గడుసు సైదులు, కొండ శంకర్ గౌడ్, శ్రీను, ఎండీ. యూసుఫ్, నరేష్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, నాగరాజు, పందిరి సతీష్ పాల్గొన్నారు.

చిట్యాలటౌన్: చిట్యాల పట్టణంలోని ముత్యాలమ్మగూడెంకు చెందిన బొడ్డుపల్లి నరసింహ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. నరసింహ భార్య బొడ్డుపల్లి సంతోషకు 1998- 99 ఎస్ఎస్సీ బ్యాచ్‌కి చెందిన నరసింహ సహ విద్యార్థులు అందరూ కలిసి రూ.52,500 పోస్ట్ ఆఫీస్‌లో బొడ్డుపల్లి సిరిలక్ష్మి పేరుమీద ఫిక్స్ డిపాజిట్ చేసి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం సభ్యులు జెరిపోతుల సత్యనారాయణ, జిట్ట చంద్రకాంత్, మాస నరేష్, పోలాస కన్నయ్యచారి, ఎండీ. అబ్దుల్ ఖాసిం, గుంజ నరసింహ, ఏర్పుల సైదులు, చిర్రబోయిన నరసింహ, కొత్తకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణం సీతారాంపురం గీతామందిర్ శ్రీ కృష్ణ దేవాలయం నందు శ్రీ గోదా దేవి అమ్మవారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు పాల్గొన్నారు. వారి వెంట ఆలయ చైర్మెన్ బండారు కుషలయ్య స్థానిక కౌన్సిలర్ చిదేళ్ళ సత్యవేణి, ఆయిల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పదోన్నతుల్లో 10శాతం రిజర్వేషన్ అమలుచేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వం రెండు మూడు రోజుల్లో షెడ్యూల్ విడుదల చేయనున్న ఉపాధ్యాయ పదోన్నతుల్లో గిరిజనులకు జీవో ఎంఎస్ నెంబర్ 130 తేదీ 9-11-2022 ప్రకారం 10 శాతం రిజర్వేషన్ అమలుపరిచేలా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని బంజారా ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథ నాయక్ కోరారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ 2009 సంవత్సరం తర్వాత పెద్ద మొత్తంలో ఏర్పడిన ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నందున రిజర్వేషన్ కచ్చితంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రోస్టర్ కం రిజర్వేషన్ ప్రకారం ప్రభుత్వ ఉత్తర్వులను విద్యాశాఖ అధికారులకు తక్షణం జారీ చేయాలన్నారు. ఈ సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు గోపి, సైదానాయక్, శ్రీనునాయక్, మక్లానాయక్, ఛీనానాయక్ తదితరులు పాల్గొన్నారు



గుమ్మి భద్రమ్మ మృతి పట్ల మంత్రి సంతాపం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం ఏపూర్ గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు స్వర్గీయులు గుమ్మి బక్కారెడ్డి సతీమణి గుమ్మి భద్రమ్మ (92) మృతి చెందారు. సోమవారం విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆమె మృత దేహానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
మంగళవారం 17 జనవరి 2023



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేసిన డీఎస్పీ, సీఐ

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని డీఎస్పీ వెంకటే శ్వర్‌రెడ్డి, హుజూ ర్‌నగర్ సీఐ రామ లింగారెడ్డి సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్సవ కమిటీ చైర్మెన్‌గా సంకరమద్ది నిరంజన్‌రెడ్డి

పెన్‌పహాడ్:మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామానికి చెందిన ప్రఖ్యాత త్రికూటేశ్వర ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్‌గా అదే గ్రామానికి చెందిన సంకరమద్ది నిరంజన్‌రెడ్డిని సోమవారం గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనతో పాటు గౌరవాధ్యక్షులుగా సంకరమద్ది శ్రవణ్‌రెడ్డి, కొండ జానకిరాములు, ఏపూరి నగేష్ ప్రధాన కార్యదర్శిగా మచ్చ ఐక్కయ్య, ఉపాధ్యక్షులుగా ఒగ్గు సతీష్, రావుల తిరుపతయ్య, కార్యదర్శులుగా కొండ నాగయ్య, గాజుల శ్రవణ్, కోశాధికారిగా రాంరెడ్డి జగ్గారెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవానికి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అందరూ సహకరించి మహాశివరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరపడానికి సహకరి ంచాలని కోరారు.



ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మాణపనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ-మునగాల

గరిడేపల్లి మండలం కీతవారిగూడెం నుండి కొక్కిరేణి మీదుగా మునగాల వరకు గల ఆర్ అండ్ బీ రోడ్డు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం రోడ్డు విస్తరణ పనులను సీపీఐ(ఎం) బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆధ్వర్యంలో చేసిన అనేక పోరాటల ఫలితంగా రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని గుర్తుచేశారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని కోరారు.రోడ్డు నిర్మాణం పూ ర్తయితే నాల్గు మండలాల్లో



ని15 గ్రా మాల ప్రజలకు సౌకర్యం కలుగుతుందని చెప్పారు.

మండలంలోని గణపవరం బ్రిడ్జి నిర్మాణానికి అదనపు నిధులు కేటాయించాలన్నారు. రోడ్డు విస్తరణకు పనులకు ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, దళిత ఇండియన్స్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇన్ ఇండస్ట్రీ(డిక్కీ) జిల్లా అధ్యక్షులు కొండమీది గోవిందరావు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మిట్టగణ్పుల ముత్యాలు, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య, కొక్కిరేణి గ్రామ ఉప సర్పంచ్ రావులపెంట బ్రహ్మం, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, నాయకులు నిడిగొండ శంభ య్య, ఇంటూరు హుస్సేన్, ఒట్టెపు చిన్న సైదులు, పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో భారీ చేరికలు

నవతెలంగాణ-చివ్వెంల



ఓపీడీఆర్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని చందుపట్ల గ్రామంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుద్దేటి చినవెంకన్న, ఇతర పార్టీలకు చెందిన 200 మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు.దేశ ప్రజలు తెలంగాణలో జరుతున్న అభివృద్ధి వైపు చూస్తున్నారన్నారు.సూర్యాపేట నియోజకవర్గంలో 50 ఏండ్లలో జరగని అభివృద్ధి ఎనిమిదేండ్లలో చేసి చూపెట్టామని చెప్పారు.అన్ని పార్టీలు ఖాళీ కావడం ఖాయమన్నారు.నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.సీఎం కేసీఆర్ అనేక సంక్షేమపథకాలను ప్రజలకు చేర్చి వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారని చెప్పారు. అనంతరం గ్రామంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్, పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు, మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, సర్పంచ్ బోయిళ్ళ కృష్ణ, శిగ వీరస్వామి, శిగ శ్రీను, కృష్ణ, శోభన్‌బాబు, కోడి రవి, పొనుగోటి శ్రీధర్, కలగాని వెంకన్న, పిల్లి శ్రీను, కోడి కృష్ణ, వీరయ్య, శ్రీశైలం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-తుంగతుర్తి



మండలపరిధిలోని వెంపటి జెడ్పీ హైస్కూల్‌లో 1998-99 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు.24 ఏండ్ల తర్వాత అందరూ ఒకచోట కలుసుకోవడం వల్ల వారి ఆనందానికి హద్దులు లేకుండా ఒకరినొకరు ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆనందంగా గడిపారు.ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగాలు, వ్యవసాయ, వ్యాపారాల్లో స్థిరపడిన వారంతా కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు.ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తోటి స్నేహితులకు ఆదుకునే దిశగా సమాలోచనలు చేశారు.ప్రతియేటా అందరూ ఒక చోట కలుసుకునేందుకు నిర్ణయించుకున్నారు.అనంతరం వనభోజనాలు ఏర్పాటు చేసుకుని ఉత్సాహంగా గడిపారు.పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి కృషి చేసిన కూరపాటి రవీందర్,గౌరు ఎల్లయ్య, వేణు,లింగయ్య లను అభినందించారు.ఈ కలయికలో చిత్తలూరి సుమలత, ఇందిర, యోగితా, శోభ, రమేష్, రేగటి శ్రీనివాస్, కొండగడుపుల శ్రీనివాస్, ప్రేమయ్య, వెంకన్న, ఎల్లయ్య, రామచంద్రు, సతీష్, గుగులోతు మురళి పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజు

నవతెలంగాణ-తుంగతుర్తి

క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందించడమే కాక, మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయని తెలంగాణ ఉద్యమకారులు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు అన్నారు.ఆదివారం మండలపరిధిలోని గుడితండా గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ,క్రికెట్ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు.ఈ మేరకు క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని,చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు.పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని,క్రీడా పోటీల్లో గెలుపోటములను పట్టించుకోకుండా,క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు.క్రీడల్లో ముందుకు సాగాలంటే నిరంతర సాధనే ముఖ్యమన్నారు.అనంతరం క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ దంపతులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జయపాల్ నాయక్, అంజి,మహేందర్,పరుశరాములు పాల్గొన్నారు.



బహిరంగ సభను విజయవంతం చేయాలి

- విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



ఈనెల 18 న ఖమ్మంలో జరిగే బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మంలో జరిగే సభ దేశ రాజకీయాల్లో సరికొత్త మార్పులకు శ్రీకారం చుడుతుందని, దేశ ప్రజల కోరిక మేరకు కేసీఆర్ బీఆర్‌ఎస్ పార్టీ ప్రారంభించడం జరిగిందన్నారు.రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం అందించే నిధుల్లో తీవ్ర వివక్ష ఉందని, నరేంద్ర మోడీ దుర్మార్గపు పాలన చేస్తున్నారని, అడిగే వారే లేరు అన్నట్లు మోడీ అహంకారంతో వున్నాడు అని,తెలంగాణ బాగుపడుతుంటే ప్రధాని నరేంద్ర మోడీ అడ్డుపడుతున్నాడు ఘాటుగా విమర్శించారు. తెలంగాణను విద్యుత్ వెలుగులు వెదజల్లే విధంగా కేసీఆర్ ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్, జిల్లా ఇన్‌చార్జి ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, ఎంపీపీ చింతా కవితా రాధారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పద్మ తదితర ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తొలి ఉద్యమకారుల సమావేశాన్ని విజయవంతం చేయాలి

- సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 21 న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో 1969 తొలి ఉద్యమకారుల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ అన్నారు.సోమవారం జిల్లాకేంద్రంలోని సూర్యాపేట కిరాణా మర్చంట్ అసోసియేషన్ నందు నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.1969లో ప్రత్యేక రాష్ట్ర సాధనకై ప్రజా ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి, 2001లో కేసీఆర్ సారథ్యంలో మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధనకై కృషిచేసిన 1969 ఉద్యమకారులను స్వతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని పేర్కొన్నారు. అర్హులైన వారికి స్వతంత్ర సమరయోధులుగా గుర్తించి పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.ఆరోగ్య, ఆహారభద్రత కార్డులను మంజూరు చేయాలని కోరారు.బస్సు, రైలు ప్రయాణాలలో రాయితీ కల్పించాలన్నారు.తొలి ఉద్యమకారుల సంఘం అనేక ఉద్యమాలు చేసినప్పటికీ న్యాయం జరగడం లేదన్నారు.కావున రవీంద్ర భారతిలో జరుగు సమావేశానికి తొలి ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు నీలకంఠ చలమంద, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారాంరెడ్డి, జిల్లా నాయకులు సీహెచ్.విశ్వేశ్వర్‌రావు, ఎస్ఏ హమీద్ ఖాన్, కె.వెంకటేశ్వర్లు, డి.కిషన్‌నాయక్, గెల్లి సత్యనారాయణ, రంగయ్య, డి.సత్యనారాయణ, ఎస్.రామచంద్రారెడ్డి, గాజుల సత్తయ్య, లక్ష్మి రుద్రమ, భద్రమ్మ ,రాజమ్మ, శాంతమ్మ, కళమ్మ, పెద్దన్న నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



రెడ్‌బకెట్ షాప్‌ను సీజ్ చేసిన మున్సిపల్ అధికారులు

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని రామలింగేశ్వర టాకీస్ రోడ్ నందు గల రెడ్ బకెట్ బిర్యానీ షాపును మున్సిపల్ అధికారులు సోమవారం సీజ్ చేశారు.షాపులో ఉన్న రెడ్ బకెట్ లో బిర్యానీ కొనుగోలు చేసిన సాయి రామ్ అనే ఒక కస్టమర్ బిర్యానీ తినే సరికే వాంతులు అయ్యాయి.ఈ నేపథ్యంలో మున్సిపల్ కమీషనర్ పి.రామానుజుల రెడ్డి కి బాధితుడు పిర్యాదు చేశాడు.దీంతో కమిషనర్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,జనార్ధన్ రెడ్డి, సిబ్బంది కొండేటి వెంకన్న ,పిడమర్తి ప్రసాద్ ,రాజేష్ లు షాప్ ను పరిశీలించారు.కాగా షాపులో చికెన్ వాసన వస్తుండటం తో వెంటనే వారు షాపును సీజ్ చేశారు. పట్టణంలో ఎవరైనా ఇలాంటి సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-మద్దిరాల

చేతికొచ్చిన కొడుకు పండుగ పూట తమతో కలిసి ఆనందగ గడిపి రాత్రి పూట స్నేహితులతో కలిసి సినిమాకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో చనిపోయిన సంఘటన మండలంలోని రామచంద్రపురంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన వల్లపు కొమురయ్య,సోమలింగమ్మ దంపతులకు మూడవ సంతానం అయిన వల్లపు ప్రవీణ్ (21) సంక్రాంతి పండుగ రోజు తోటి స్నేహితులతో రోజంతా క్రికెట్ ఆడి ఆనందంగా గడిపి సాయంత్రం తన ఇద్దరి స్నేహితులతో మహ-బాద్ జిల్లా తొర్రూరు కు మోటార్ సైకిల్ పై సినిమాకు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చే క్రమంలో రాత్రి ఒంటి గంట సమయం లో మాటేడు గ్రామ సమీపంలో జాతీయ రహదారి పై ఎదురుగా వస్తున్న మోటార్‌సైకిల్‌ను బలంగా ఢీ కొట్టడంతో ప్రవీణ్ అక్కడికక్కడే మృతి చెందగా స్నేహితులు ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయని మృతుడు ప్రవీణ్ తో పాటు గాయాలైన ఇరువురిని పోలీసులు మహ బాద్ ఏరియా ఆస్పత్రికి తరలించామన్నారు.చేతికొచ్చిన కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులతో పాటు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రజావాణిలో ప్రజలు అందజేసిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ పాటిల్‌హేమంత్ కేశవ్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యస్.మోహన్‌రావుతో కలిసి మాట్లాడారు.ప్రజలు వివిధ సమస్యలపై అందచేసిన దరఖాస్తులపై అధికారులు సత్వర పరిష్కారం చూపాలని సూచించారు.అనంతరం ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించి 8 దరఖాస్తులు అందాయని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.



ఎర్రజెండా వీరుడు జుట్టుకొండ నారాయణ

నవతెలంగాణ-గరిడేపల్లి

ఎర్రజెండా వీరుడు జుట్టుకొండ నారాయణ అని మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో జరిగిన నారాయణ ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న సీపీఐ(ఎం) మండల కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ నారాయణ చిన్నతనం నుండే ఎర్ర జెండా పట్టుకొని అనేక గ్రామాల్లో ఉద్యమం కోసం పనిచేస్తూ గ్రామాల్లో కొచ్చే నాయకులకి సహాయ సహకారాలు అందిస్తూ ఉండేవాడని, తనతో పాటు కుటుంబం మొత్తాన్ని ఉద్యమ మార్గంలో నడిపిన మహా గొప్ప వ్యక్తి నారాయణ అని కొనియాడారు. నారాయణ కుమారులు పార్టీలో కీలక బాధ్యతలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బసవయ్య, శ్రీనివాస్, కుటుంబ సభ్యులు లచ్చయ్య, వెంకట్, సీనియర్ నాయకులు సైదయ్య, నారాయణ, వీరస్వామి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాద కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మోతె

ఈ నెల 11 వ తారీఖున మామిండ్లగూడెం గ్రామ సమీపంలో మండల పరిధిలోని రాంపురం తండా గ్రామానికి చెందిన దంపతులు ఓర్సు రమేష్ ఓర్సు దేవి కుటుంబానికి మామిళ్లగూడెం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ కరస్పాండెంట్ ఎండి జాన్మియా చలించి సోమవారం 5000 రూపాయల ఆర్థికసాయం అందజేశారు వారి ముగ్గురు పిల్లలైన లోకేష్,అమూల్య, ధనకు తమ పాఠశాలలో ఉచితంగా విద్యాభ్యాసంతో పాటు పుస్తకాలు, యూనిఫామ్ ఇస్తామని హామీ ఇచ్చారు.వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లి వెంకటమ్మకు నెలకు రూ.వెయ్యి పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రాంపురంతండా గ్రామపెద్దలు దాతృత్వం చాటుకున్న పాఠశాల యాజమాన్యాన్ని సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామపెద్దలు సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ నాగునాయక్, కరస్పాండెంట్ ఎండి జాన్‌మియా, అకాడమిక్ డీన్ అజారుద్దీన్, డైరెక్టర్ సయ్యద్‌మియా,ఎంపీటీసీ కవిత మహేందర్, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సాధ్య, ఉపాధ్యాయులు ఎస్‌కె.జలాల్, టి.మహేష్ పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గులపోటీలు

- విజేతలకు మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-సూర్యాపేట

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమవారం స్థానిక 45 వ వార్డులో నివాసాల ముందు 350 మంది మహిళలు ముగ్గులు వేశారు.కాలనీలో ప్రతి ఇంటికి తిరిగి మహిళలు వేసిన ముగ్గులను పరిశీలిస్తూ వారి వారి ఇండ్ల వద్ద మహిళలకు వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్,జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు అప్పం శ్రీనివాసరావులు చీరలను బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పం శ్రీనివాసరావులు మాట్లాడుతూ కాలనీలో ముగ్గుల పోటీలలో పాల్గొన్న 350 మంది మహిళలకు వారి ఇండ్ల వద్ద బహుమతిగా జి షాపింగ్ మాల్ వారిచే ప్రతి ఒక్కరికి చీరలను అందజేసినట్లు చెప్పారు. ముగ్గుల పోటీలలో విజేతలైన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ కన్సోలేషన్ బహుమతులను మంగళవారం నాడు వార్డులో జరిగే కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అందజేస్తారని తెలిపారు. మొదటి బహుమతి రూ.10 వేల పట్టుచీర, రెండో బహుమతి రూ.7500 విలువ కలిగిన పట్టుచీర, మూడవ బహుమతి రూ.5000 విలువ చేసే పట్టు చీర ఇంకా పది కన్సోలేషన్ బహుమతులు రూ.1000 విలువ గల చీరలను మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా అందజేస్తామని వారు వివరించారు . ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ ఎస్ పార్టీ నాయకులు గండూరి క్రపాకర్, మాజీ కౌన్సిలర్ సయ్యద్ సలీం, నూకల వెంకట రెడ్డి, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు మిట్టకోల యుగంధర్, జిల్లా నాయకులు పిషిక వీరయ్యయువజన నాయకులు కొంగరి ఉపేందర్, పున్న వెంకన్న, వావాల్ దాస్ జగదీష్, డాక్టర్ శిరీష, డాక్టర్ ప్రమీల, డాక్టర్ దుర్గా భాయ్, రాచకొండ శ్రీనివాస్, గుడగంట్ల విద్యాసాగర్, గుడగుంట్ల లక్ష్మి, తెరటపల్లి సతీష్, బెజగం ఫణింద్ర, మిట్టపల్లి రమేష్, వుల్లి రామాచారి పాల్గొన్నారు.



వ్యకాస ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-చిలుకూరు

సంక్రాంతి పండుగకు ప్రతి ఇంటి ముందు కనువిందులైన ముగ్గులతో అలంకరించుకోవడమే సంక్రాంతి పండుగకు నిదర్శనమని సీపీఐ(ఎం) అనుబంధ సంఘమైన వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మైలార్ శెట్టి లింగయ్య అన్నారు. మండలంలోని ఆచర్లగూడెం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగానే ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నామన్నారు.గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి ముసి శీను రాగి బిందెను బహూకరించగా రెండవ బహుమతి మొలుగూరి నాగరాజు రైసు కుక్కర్ మూడవ బహుమతి కాకి సీతారాం స్టీల్ క్యాన్ నాలుగవ బహుమతి సా రెడ్డి వినోద వీరారెడ్డి మూడు గిన్నెల క్యారేజీ ఐదోవ బహుమతి పేర బోయిన ఉజ్వల హాట్ బాక్స్ దాతలుగా అందించారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నారా సాని వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ ముసి లక్ష్మీనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు గట్టు లింగయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



వాసవిక్లబ్ ఆధ్వర్యంలో రైతులకు సన్మానం



నవతెలంగాణ-నేరేడుచర్ల

దేశానికి వెన్నెముకగా కీర్తించబడుతున్న రైతన్నలను వాసవి క్లబ్,వాసవి వనితా క్లబ్ ఘనంగా సన్మానించింది. మూడు రోజుల సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని సోమవారం కనుమ పండుగ సందర్భంగా మండలానికి చెందిన రైతులు దొంతిరెడ్డి పెదరామిరెడ్డి, ఒగ్గు సైదులు,గుండెబోయిన వెంకన్న, మలిగిరెడ్డి సైదిరెడ్డి, పోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, గుర్రం జాన్‌రెడ్డిలను పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు.వారు చేస్తున్న సేవలను కీర్తించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిణె అరుణ, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ రాచకొండ విజయలక్ష్మి, వాసవి వనితా క్లబ్ అధ్యక్షులు కొత్తా లక్ష్మణ్ వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గజ్జల కోటేశ్వరరావు, కోశాధికారులు యాగా భాగ్యలక్ష్మి, పోలిశెట్టి అశోక్, సోమప్ప దేవాలయ చైర్మెన్ రాచకొండ శ్రీనివాసరావు, మాజీ జోన్ చైర్మెన్ కందిబండ శ్రీనివాసరావు, ఆర్యవైశ్యసంఘం పట్టణ మహిళా అధ్యక్షురాలు కందికొండ వాసంతి, వాసవి, వనిత క్లబ్ సభ్యులు మురారిశెట్టి రమేష్, ఊటుకూరు నటరాజ్, పాల్వాయిగోపాలకృష్ణ, భువనగిరి అంజయ్య, పరమేశం, కళావతి, సువర్ణ, పద్మ, నరసకుమారి, సంధ్య, ధనలక్ష్మి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో మఠంపల్లి మండలం కాల్వపల్లి తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఎంపీటీసీ లక్ష్మీబారత్ నాయక ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరారన్నారు.ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు భూక్యా రంగమ్మ, శంకర్‌నాయక్, బానోతు సేవియా, పాండు, భాస్కర్, భూక్య కిరణ్, మాలోతు హనుమాన్ పాల్గొన్నారు.

దళిత టీచర్ మల్లికార్జున్‌పై దాడిని నిరసిస్తూ నేడు నిరసనా కార్యక్రమాలు

నవతెలంగాణ-సూర్యాపేట

నిజామాబాద్ జిల్లాలో కోటగిరి గ్రామంలో టీచర్ మల్లికార్జున్‌పై దాడి చేసిన బీజేపీ రౌడీమూకలను వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ నేడు జిల్లాలో జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సీఐటీయూ-253 డైరీని పెయింటర్ వర్కర్స్ యూనియన్ నాయకులకు అందజేస్తూ ఆయన మాట్లాడారు.మల్లికార్జున్‌ను కులం పేరుతో దూషించి గుడిలో తీసుకపోయి బొట్టు పెట్టి విధుల్లో తిప్పి కొట్టి అవమానపర్చిన బీజేపీ రౌడీమూకలను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.ఇలాంటి చర్యలకు వ్యతిరేకంగా సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగు నిరసనలో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల్లో పట్టణాలలో నిరసన కార్యక్రమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కులం పేరుతో ఘోరంగా అవమానపరిచిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు వెంటనే నమోదు చేయాలని దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.వినాయక పండగకు చందాలు ఇవ్వలేదని కారణంతో మల్లికార్జున్‌పై కక్ష పెంచుకొని అదును చూసి ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పెయింటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పేరాల వెంకన్న, వీరన్న, నరేష్ పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన తుర్పాటి రోశయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబసభ్యులను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్,మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ ,ప్రధాన కార్యదర్శి చాడరాజు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్,వార్డు సభ్యులు రాజశేఖర్, కరుణరాజు తదితరులు పాల్గొన్నారు.



ఆటలపోటీలు ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని తూర్పుగూడెంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో చదివే ఆరో తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు బీర్ల యువసేన తరపున సోమవారం ఆటల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండలవర్కింగ్ ప్రెసిడెంట్ అంతే అఖిల్, శ్రీకాంత్, సాయి, చందు, శివ, యశ్వంతు తదితరులు పాల్గొన్నారు.





మోకాళ్ళ మీద నిలబడి నిరసన తెలిపిన బీఎన్.తిమ్మాపురం గ్రామస్తులు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

బస్వాపురం ప్రాజెక్టులో ముంపుకు గురవుతూ సర్వం కోల్పోతున్న బి.యన్ తిమ్మాపురం గ్రామ ప్రజలు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. సోమవారం మండల పరిధిలోని బియన్. తిమ్మాపూర్ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికై బస్వాపూర్ రిజర్వాయర్ క్యాంపు కార్యాలయం దగ్గర చేస్తున్న దీక్షలు 49వ రోజుకు చేరుకోగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ హాజరై, మాట్లాడారు. తిమ్మాపూర్ గ్రామ ప్రజల పోరాటం న్యాయమైనదని ఇప్పటికైనా జిల్లా ఇన్ చార్జీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని నిర్వాసితులతో చర్చలు జరిపి వారి యొక్క సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల పోరాటాన్ని 20 తేదీ నుండి తిమ్మాపూర్ గ్రామ ప్రజలతోపాటు రిజర్వాయర్లో భూములు కోల్పోతున్న అన్ని గ్రామాల ప్రజల్ని సమీకరించి పోరాటాన్ని ఉధృతంగా కొనసాగిస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిన్నం లతా రాజు, ఎంపిటిసి ఉడత శారద ఆంజనేయులు యాదవ్, మాజీ సర్పంచి రావుల అనురాధ నందు, హై స్కూల్ చైర్మన్ ఉడత మహేందర్, డొంకెను ప్రభాకర్ గౌడ్, ఎడ్ల చిన్న సత్తిరెడ్డి, పిన్నెం జమ్మయ్య, జిన్న నరసింహ, రావుల శివానంద్, నకిరే కంటి పెద్ద బాలయ్య మేడబోయిన హరినాథ్, నకరికంటి సుధాకర్, వల్లందాస్ పరమేష్, జూపల్లి దేవేందర్, ఉడుత మల్లేష్,నకిరేకంటిబలరాం,అన్నపునందు,బోనాలరాములు పాల్గొన్నారు.



యువత క్రీడలలో రాణించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యువత క్రీడలలో రాణించాలని కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పూల నాగయ్య అన్నారు.మండలకేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం ఆవరణలో బజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పది రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో భాగంగా, రాజపేట, నగరం జట్ల మధ్య జరిగిన పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.టాస్ వేసి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బజరంగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు బలిగే వెంకటేష్ ,లక్కాకుల సంతోష్, కిరణ్, మహేష్, భాను, శివ, సందీప్, శరత్, వేమ ఉపాధ్యాయులు పూల చంద్రకుమార్, రాకేష్, సందీప్, వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం అధ్యక్షునిగా జక్కస్వామి

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలంలోని గురుననాథపల్లిలో సోమవారం అంబేద్కర్ సంఘం అధ్యక్షునిగా జక్కస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ కుల సభ్యుల సమక్షంలో తనను ఎన్నుకున్న పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.అంబేద్కర్ సంఘానికి శక్తివంచన లేకుండా సేవ చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జువ్వి మంజుల, పుర్మ అలివేలు, జక్క యాదమ్మ, జక్క భవాని ప్రసాద్, జక్క ప్రభాకర్, ఈరయ్య, సల్వాద్రి రామకృష్ణ, యాట రాజు, కేతం జయకుమార్,జక్క రఘు, జక్క స్వామీ,పుర్మ మహేష్, జక్క మధుకర్,జక్క శ్రావణ కుమార్,జక్క రాంచందర్, జక్కరవి తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పురపాలక సంఘం సోమవారం 5వ వార్డు క్రాంతినగర్‌లో బీఆర్ఎస్ కార్యకర్త చింతకింది సత్యనారాయణ మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు.రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి స్పందించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.మృతుని కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ చింతకింది మురళి,గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, ఆర్టీఏ సభ్యులు పంతం కృష్ణ, కౌన్సిలర్లు బేతి రాములు, రాయపురం నర్సింహులు, వెంకటయ్య, పత్తి వెంకటేష్, కూతాటి అంజన్‌కుమార్, కటకం సిద్ధిరాజు, చిమ్మి శివమల్లు, సీసా సత్తయ్య కోనాపురం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వడపర్తిలో ముగ్గులపోటీలు

భువనగిరిరూరల్ : సంక్రాంతి సందర్భంగా వడపర్తి గ్రామంలో శ్రీ బాలాజీ కేబుల్ నెట్‌వర్క్, శ్రీ రాజరాజేశ్వరి టెక్స్‌టైల్స్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులుయాదవ్, భువనగిరి రూరల్ ఎస్సై -2 సైదులు హాజరై ముగుల్ల పోటీలను ప్రారంభించారు.80 మంది ముగ్గుల పోటీలలో పాల్గొనగా మొదటి బహుమతి పాండాల శిరీష గెలుపొందారు.పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్యఅతిథులు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో బొమ్మ నర్సయ్య, పాండల మైసయ్య, బొమ్మ వెంకటేష్, పాండాల రాజ్‌కుమార్, ఉడుత ధనకోటి, సేవర్థి చంద్రమౌళి పాల్గొన్నారు.

కాలువపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీసభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

కాళేశ్వరం పరిధిలోని బస్వాపురం (నృసింహ) ప్రాజెక్టు నుండి నారాయణపురం వరకు సాగు,తాగు నీళ్లు పోవడానికి ముత్తిరెడ్డిగూడెం రైతుల పొలాల నుండి తీసిన కాల్వపైన రైతులు, వృత్తిదారులు తమపోలాదగ్గరకు వెల్లడానికి బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీసభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండలపరిధిలోని ముత్తిరెడ్డిగూడెంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాలువపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బాధిత రైతులతో, వృత్తిదారులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం మీదుగా బస్వాపురం రిజర్వాయర్ నుండి నారాయణపురం వరకు నీళ్లు పోవడానికి తీసిన కాలువలో భూములు కోల్పోయిన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.కానీ మరోపక్క కాలువ అవతిలి భాగంలో 150 మంది పైగా ఉన్న రైతులు సువ వారుగా 450 ఎకరాల భూమి సాగు చేసుకోవడానికి తమ పొలాలకు పోకుండా, ప్రభుత్వానికి చెందిన 500 ఎకరాలకు పైగా ఉన్న గుట్టల భూమిలోకి గొర్రెల,మేకల కాపర్లు, పాడి రైతులు తమ గొర్రెలను, మేకలను, ఆవులను, గేదెలను తోలుకపోయి మేపుకొని కుటుంబాలను పోషించుకోకుండా, మత్స్య కార్మికులు తమ సొంత భూమిలో ఉన్న కుంటల్లో చేపలను పెంచుకుని పట్టుకోకుండా లోతైన, వెడల్పైన కాలువలు తీసి బ్రిడ్జి నిర్మాణం చేయకుండా రైతాంగాన్ని, వృత్తిదారులను, గొర్రెల, మేకల పెంపకం దారులను,పాడి రైతులను అధికారులు,పాలకులు మోసం చేస్తున్నారని విమర్శించారు.ఆనాడు రైతు పొలాల నుండి కాల్వ తీస్తున్నప్పుడు ప్రాజెక్టు అధికారులు, జిల్లా ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు కాలువల పైన బ్రిడ్జి నిర్మాణం చేపడతామని మాయమాటలు చెప్పి నేడు కాలువ తీసి ఐదేండ్లు గడుస్తున్నా ఎందుకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టలేదని ప్రశ్నించారు.రైతులు, వృత్తిదారులు పలుమార్లు జిల్లాస్థాయి అధికారులను, స్థానిక ఎమ్మెల్యేను కలిసి బ్రిడ్జి నిర్మాణం కోసం అనేక సార్లు దరఖాస్తు పెట్టుకున్నా ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు.ఇప్పుడేమో కాలువ దాటడానికి ఉన్న మట్టిని తొలగిస్తామని ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాలుపైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే ప్రాజెక్టు పనులను అడ్డుకుంటామని, స్థానిక ప్రజాప్రతినిధుల, ఎమ్మెల్యే ఇండ్ల ముందు నిరసనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కొండఅశోక్, గ్రామ శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ, గ్రామ రైతులు కొండ నందు, గజ్జి మల్లయ్య, యాదగిరి, గజ్జి ఐలయ్య, గజ్జికిరణ్, గుడ్డెలుగుల శివయ్య, కన్నెబోయిన గంగరాజు, ఎడ్ల కిష్టయ్య,ఏశమేని నర్సింహ, ఏశమేని పాండు, మాటూరిరామచంద్రం, ఎడ్లసాయమ్మ, రాజు, నాగరాజు, బాలనర్సింహ, వెంకటయ్య, వీరేశం, శ్రీను,అంజయ్య, మల్లేశం, లక్ష్మయ్య, లింగయ్య, కుమార్, చంద్రమౌళి, మహేష్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

మహిళల చైతన్యానికి ప్రతీక ముగ్గులపోటీలు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మహిళల చైతన్యానికి ప్రతీక ముగ్గులపోటీలని సాహితీవేత్త , కవి రచయిత డాక్టర్ తిరునగరి శ్రీనివాస్ అన్నారు.మండలకేంద్రంలో కనుమ పండుగలను పురస్కరించుకొని మండలకేంద్రంలో ఆదివారం డీవైఎఫ్ఐ, ఐద్వా కాటమయ్యనగర్, ద్వారకానగర్ లో,కాలనీ మహిళలతో ముగ్గులపోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గులు వేయడం మహిళల నైపుణ్యం చూపించడమే కాకుండా, ఇది మహిళల చైతన్యాన్ని, సాధికారికతను ప్రతిబింబిస్తుందన్నారు.ప్రపంచంలో ఏ దేశంలో దక్కని విలువ మన సమాజంలో మహిళలకు దక్కుతుందని చెప్పారు.మహిళా చైతన్యానికి,సాధికారికతకు, పురుషాధిపత్యానికి వ్యతిరేకంగా సమాజంలో మేము దేనికి తక్కువ కాదనేవిధంగా మహిళలు నిలిచే విధంగా ముగ్గులు ఉంటాయన్నారు.సమాజంలో మహిళలు ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ, వారిపట్ల వివక్ష కొనసాగుతూనే ఉందన్నారు.మహిళలు వేసిన ముగ్గులను పరిశీలకులుగా, ఉపాధ్యాయురాలు కే.సత్యవతి,జ్ఞానేశ్వరి, చైతన్య లు మహిళలు వేసిన ముగ్గులను పరిశీలన చేసి మొదటి మూడు ముగ్గులను ఎంపిక చేశారు.అనంతరం తిరునగరి శ్రీనివాసులు చేతుల మీదుగా బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు.కాలనీకి మహిళలు హాజరయ్యారు.డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మహిళా సంఘం పట్టణ కార్యదర్శి ఐలి చంద్రకళ, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్, సీఐటీయూ మండల కన్వీనర్ మోడీగారి రమేష్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మొరిగాడి చంద్రశేఖర్,డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు చిన్న రాజేష్ ,గణగాని మల్లేశ్, మాదాని నవీన్, సతీష్, మోరిగాడి రాజు,అంజయ్య, ఆది సూర్జిత్, పాసికంటి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధల నడుమ సంక్రాంతి కనుమ పండుగలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భక్తి శ్రద్ధల నడుమ సంక్రాంతి కనుమ పండుగలను పట్టణ ప్రజలు నిర్వహించుకున్నారు. స్థానిక రైతులు కనుమ సందర్భంగా పశువుల పండగ నిర్వహించారు.ప్రకృతిని కొలుస్తూ పట్టణ ప్రజలు ఆనందోత్సవాల మధ్య పండగలను వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగకు బహుదూర్‌పేట, సాయిగూడెం, రెడ్డిగూడెం, బీసీకాలనీ, సోమరాజు బావితో పాటు పట్టణంలోని పలు వార్డులలో మహిళలు వాకిళ్ళు అందంగా ముస్తాబు చేసి ముగ్గులు పరిచి బొమ్మెమ్మలతో తీర్చిదిద్దారు.హరిదాసుల వాళ్ళు, గంగిరెద్దుల వాళ్ల హరి కీర్తనాలతో సందడి చేశారు. కాళ్లకు గజ్జలు కట్టి చిడతలు తాంబూరతో ఆడి పాడారు. చిన్నారులు, యువత మాంజాదారంతో పతంగులు ఎగురవేస్తూ సందడి చేశారు.పతంగుల అమ్మకాలు పట్టణంలోని దుకాణ సముదాయాల వద్ద ముందు రోజు నుండే అమ్మకాలు ప్రారంభమయ్యాయి. 7, 10 , 15 20 , 30 , 50 ,70, 80, 120 రూపాయలలో వివిధ రకాల సైజులలో వివిధ రకాల కలర్లు గల పతంగులు విక్రయదారులు, వినియోగదారులకు అమ్మకాలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ ముందు నాలుగురోజుల నుండే వైన్స్, కిరాణాషాపులు, నూనె షాపులు, బట్టలషాపులలో బట్టలు, కిరాణా సామాను వినియోగదారులు



కొనుగోలు చేశారు.బంధుమిత్రులతో ప్రతి గృహం కళకళలాడుతూ కనిపించింది.గృహిణులు వివిధ రకాల పిండి వంటలు చేశారు.మాంసం కొనుగోలు కొరకు ముందు రోజు నుండే పదిమంది ఒక దగ్గర చేరి గొర్ల కాపరుల దొడ్ల వద్ద ఒక్కో పోటేలు,మేకను దాదాపు రూ.8 వేల నుండి రూ.12 వేల వరకు కొనుగోలు చేశారు.మార్కెట్లో కిలో మటన్ 800 నుండి 1000 రూపాయల వరకు ప్రస్తుతమే వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారు.వెయ్యి రూపాయల వరకు మాంసం కిలో చొప్పున అమ్మే అవకాశం ఉందని పట్టణంలోని మాంసం వినియోగదారులు పేర్కొన్నారు.200 రూపాయల నుండి 400 రూపాయల వరకు దుకాణ యజమానులు ప్రస్తుతం అమ్మకాలు నిర్వహిస్తున్నారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్ఐ ఎండి ఇద్రీసు అలీ పట్టణ ప్రజలకు తెలిపారు.ప్రజలు ఆనందోత్సవాల మధ్య పండుగ నిర్వహించు కోవాలన్నారు.పండుగ సందర్భంగా మూడు రోజుల నుండి ఆలేరు పట్టణం గుండా ఆర్టీసీ బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై సందర్భంగా వరంగల్ వైపు వెళ్లే ప్రయాణికులతో రద్దీగా మారింది.హైవేపై పెట్రోలింగ్ వాహనాలు తిరుగుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. సంక్రాంతి కనుమ పండగల కోసం ప్రజలు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు.సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత, ఎస్కాబ్ రాష్ట్ర వైస్ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, డాక్టర్ కె.నగేశ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్యగౌడ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగామ ఉపేందర్ రెడ్డి, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పడాల శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్, సుధగాని ఫౌండేషన్ చైర్మెన్ సుధగాని హరిశంకర్‌గౌడ్, ప్రముఖ కవి, రచయిత డాక్టర్ శ్రీనివాస్,టీఆర్‌టీపీఏ జిల్లా కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు, ఎస్‌టీఓ కట్టా శ్రీనివాస్,మాయ శ్రీనివాస్ ఉన్నారు.

ఘనంగా సంక్రాంతి పండుగ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో చౌటుప్పల్‌తో పాటు తంగడపల్లి, లింగోజిగూడెం, లక్కారం, తాళ్లసింగారం, లింగారెడ్డిగూడెం గ్రామాల్లో ఆదివారం సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారి ఇండ్ల ఎదుట మహిళలు, యువతులు రంగురంగుల ముగ్గులు వేశారు.యువకులు గాలిపటాలు ఎగురవేశారు.పిండివంటలు చేశారు.దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు నిర్వహించారు. మహిళలు, యువతులు పెద్దఎత్తున పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు.ముగ్గులపోటీల విజేతలకు కౌన్సిలర్ కోరగోని లింగస్వామి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు, ఉపాధిహామీ పథకం ఇంజనీర్ రమాదేవి, బోయ రాము, నాయకులు ఆరుట్ల లింగస్వామి, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, ఉష్కాగుల రమేశ్, బోదుల శ్యామ్, తొర్పునూరి వెంకటేశ్‌గౌడ్, ఉష్కాగుల సురేశ్, రాకేశ్, బోదుల లింగస్వామి, ఊదరి నరేశ్, బోదుల నర్సింహ, ఆరుట్ల యాదయ్య, భిక్షపతి, బోదులయాదగిరి,తొర్పునూరి అరవింద్‌గౌడ్, ఆరుట్లనర్సింహ పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : భువనగిరి మండలం గ్రామంలో శ్రీకృష్ణ యువత అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీలో 105 మంది మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొన్నగా, ఇందులో 10 ఉత్తమ ముగ్గులకు గాను చీరలను , మహిళలందరికీ కన్సోలేషన్ బహుమతి ప్రదానం చేశారు.మొదటి బహుమతిగా కొత్త కళ్యాణి, ద్వితీయ బహుమతిగా శెట్టి కావేరి, తృతీయ బహుమతిగా గొర్ల లత వీరితోపాటు ఇంకా ఏడు మందికి చీరలు అందజేశారు. యూత్ అధ్యక్షులు శెట్టి వంశీ యాదవ్ మాట్లాడుతూ ముగ్గుల పోటీ



సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది అని మహిళలందరూ చురుకుగా పాల్గొని విజయం అంతం చేసిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సర్పంచ్ సర్పంచ్ కోట పెద్దస్వామి, బీఆర్ఎస్ భువనగిరి మండల ప్రధానకార్యదర్శి నీల ఓం ప్రకాష్‌గౌడ్, వార్డు సభ్యులు చుక్కల కమలమ్మ పబ్బాల రమేష్, శెట్టి సంతోష, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి సుప్రీం యాదవ్, ఎస్సీ సెల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోట మహేందర్, బీఆర్ఎస్ భువనగిరి మండల ప్రచార కార్యదర్శి చుక్కల శంకర్‌యాదవ్, శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ అధ్యక్షులు బబ్బూరి శంకర్‌గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శెట్టి శ్రీకాంత్ యాదవ్ యూత్ ఉపాధ్యక్షులు నోముల భాను, వల్లాల రాజు యాదవ్,శెట్టి అశోక్, గొట్టేటి తిరుపతి, గొట్టేటి యాదగిరి, జిట్టా నరేష్, నోముల శ్రీశైలం పాల్గొన్నారు.



'కంటివెలుగు' శిబిరాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

కంటి వెలుగు శిబిరాలలో ప్రణాళికాబద్ధంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో వైద్య అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్షించారు.ఈనెల 18న గౌరవ ముఖ్యమంత్రి ఖమ్మంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, జిల్లాలలో ఈనెల 19న ఉదయం 9 గంటలకు మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, జిల్లా పరిషత్ చైర్మెన్లు,జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచులతో ప్రారంభమవుతున్నందున జిల్లాలో ప్రజాప్రతినిధుల సహకార సమన్వయంతో ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు.కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.తాగునీరు, టాయిలెట్స్, టెంట్ వసతి, కుర్చీలు ఏర్పాట్లు చేయాలన్నారు.కేంద్రాలలోలోటుపాట్లు లేకుండా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని, కేంద్రాల వద్ద రద్దీ ఏర్పడకుండా పోలీసు భద్రత కల్పించాలన్నారు.అలాగే ఉదయం పూట కొంత మంది, మధ్యాహ్నం పూట కొంత మంది పరీక్షకు వచ్చేలా ఏర్పాట్లు చేసుకొని రద్దీ ఏర్పడకుండా చూడాలని సూచించారు.కంటి వెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలందరూ డాటా ఎంట్రీ నమోదు చేసేందుకు వీలుగా తమ వెంట తప్పనిసరిగా ఆధార్‌కార్డు తెచ్చుకునేలా గ్రామాలలో, పట్టణాల వార్డులలో అవగాహన కలిగించాలని సూచించారు.కంటి వెలుగుశిబిరాలు నిర్వహించే ప్రదేశాలను సూచించే విధంగా బోర్డులు, మార్కింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో రూపొందించిన షెడ్యూల్ ప్రకారం గ్రామాలలో, పట్టణ వార్డులలో కంటి వెలుగు శిబిరం నిర్వహించే తేదీ, ప్రదేశం తదితర వివరాలను తెలియచేసే కంటివెలుగు ఆహ్వానపత్రికలు ప్రతి ఇంటికి అందాలన్నారు.మున్సిపల్ వార్డులలో ట్రాక్టర్స్ ద్వారా, గ్రామాలలో టంటం ద్వారా కంటి వెలుగు కేంద్రాల గురించి ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.కార్యక్రమం నిర్వహణలో ప్రజలకు సమస్యలు ఉత్పన్నం కాకుండా సలహాల కోసం కలెక్టరేట్ కార్యాలయంలో 8685293312 ద్వారా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారీ, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ నారాయణరెడ్డి, డీఎంహెచ్ఓ మల్లిఖార్జునరావు, మున్సిపల్ కమిషనర్లు, వైద్యాధికారులు పాల్గొన్నారు.



క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని కంచల్‌తండా గ్రామంలో సోమవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జై సేవాలాల్ యూత్ సభ్యులకు బీఆర్ఎస్ మండల నాయకులు ధీరావత్ రమేష్ నాయక్ సుమారు రూ.50 వేల క్రికెట్ సామగ్రి, టీ షర్ట్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడ్తాయన్నారు.యువకులు క్రీడలతో శారీరక దృఢత్వానికి కూడా తోడ్పడుతాయన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ధీరావత్ సుమన్‌నాయక్, కాంగ్రెస్ మండల నాయకులు, మాజీ సర్పంచ్ వాలునాయక్,వార్డు సభ్యులు ధీరావత్ మహేందర్‌నాయక్, మాదావత్ రాజకుమార్, రాజు కుమార్‌నాయక్, పరమేష్ నాయక్, మోహన్‌నాయక్,వినోద్‌నాయక్,మహేష్, భాస్కర్, అనిల్ పాల్గొన్నారు.



భువనగిరి చెరువుకట్టను పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పెద్దచెరువుకట్టను పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.సోమవారం పెద్ద చెరువు కట్టపై లవ్ భువనగిరి పనులను పరిశీలించి జాతీయ జెండా పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. హైదరాబాద్ చౌరస్తా, నల్గొండ చౌరస్తా కూడళ్ళను అభివృద్ధి చేసి, సుందరీకరణ పనులు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి, భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ పమేలాసత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఆమె 07 ఫిర్యాదులను స్వీకరించారు.స్వీకరించిన 7 ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు రావడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా (స్థానిక సంస్థల) అదనపు కలెక్టర్ దీపక్‌తివారీ, జిల్లా (రెవెన్యూ) అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఉపేందర్‌రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.నాగేశ్వరాచారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాయావతి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండల గోలనుకొండ గ్రామంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి, బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి 67వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి మొరిగాడి శ్రీశైలం,మండల అధ్యక్షుడు సంఘీ నవీన్,నియోజకవర్గ ప్రధానకార్యదర్శి గడ్డంవీరస్వామి, కోశాధికారి సోమరుషి,మండల కార్యదర్శి గంధమల్ల కార్తీక్,గోలనుకొండ ఉపాధ్యక్షులు స్వామి,గ్రామ కమిటీ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మాజీ సీఎం మాయావతి జన్మదిన వేడుకలను బీఎస్పీ మండలకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.బాఛాసంచా కాల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పావిరాల నర్సింహాయాదవ్, మండల అధ్యక్షులు మేడి సంతోష్,మండల నాయకులు గునిరాజు, గట్టు రమేష్, నకిరేకంటి సతీష్, నకిరేకంటి నర్సింహ, నాయకులు చాంచు మల్లేష్, ఎం.దశరథ, జినుకుమార్, మేకల నటరాజ్, లల్లూటేశ్వర్, బొడ్డు తేజ, కార్తీక్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గరిడేపల్లి

ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్‌ను మండల పరిధిలోని గారకుంటతండా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ పార్టీ కీలకపాత్ర పోషించనున్నదని, అందులో గారకుంటతండా గ్రామ ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాబునాయక్, మాజీ సర్పంచ్ మంగిలి సైదానాయక్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు సాంపునాయక్, లకుపతి నాయక్, వెంకట్రాం నాయక్, ఎస్ఎంసీ చైర్మెన్ కోటయ్య జయరాం, యువ నాయకులు సర్దార్, బాలు, నరేందర్, అశోక్, లక్ష్మ, కోటేశ్వరరావు, చందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మహాసభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-పాలకీడు

ఈనెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ మహాసభను విజయవంతం చేయాలని పాలకీడు మండల నాయకులకు, కార్యకర్తలకు హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పిలుపునిచ్చారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి అధ్యక్షతన గుడుగుంట్ల పాలెం గ్రామంలో ముఖ్య నాయకులతో సమావేశమైన ఆయన, పార్టీ విధివిధానాలను వివరించారు. ఖమ్మంలో జరిగే మహాసభకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందన్నారు. నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతున్నట్లు తెలిపారు. జాతీయస్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేయడానికి అన్ని విధాల సిద్ధమని కార్యకర్తలకు స్పష్టం చేశారు. మండలంలోని సింగారం గ్రామానికి చెందిన కొందరు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దుర్గారావు, వెంకట్‌రెడ్డి, బోయ బోయిన బిక్షం, తీగల వెంకటరెడ్డి, భూక్య రవినాయక్, యూత్ నాయకుడు కొత్త వీరారెడ్డి, మల్లెపెళ్లి కోటయ్య, మునగాల సైదిరెడ్డి, మండల మైనారిటీ నాయకుడు ఎస్‌కే. గౌస్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

దేవాలయ నిర్మాణానికి దాతల సహకారం అభినందనీయం మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీశ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి దుర్గ మహేశ్వర దేవాలయ నిర్మాణంలో భాగంగా సోమవారం రామసముద్రం గ్రామనివాసి సోమ పంగు సైదులు ధర్మపత్ని సుధా, కుమార్తెలు ఐశ్వర్య-అఖిల వారి కుటుంబ సభ్యులు సోపంగ లక్ష్మి వెంకయ్య జ్ఞాపకార్థం దేవాలయ నిర్మాణానికి విరాళంగా రూ.50వేల నూట పదహారులు విరాళంగా సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా సోపంగ సైదులు, సుధ మాట్లాడుతూ దాతల సహకారంతో నిర్మిస్తున్న దేవాలయానికి ప్రతి ఒక్కరు సహకారం అందించాలని దేవాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. దేవాలయ కమిటీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సోమయ్య, ఎరకలి సైదులు, నిమ్మల మట్టయ్య, ఆర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను విజయవంతం చేయండి

- డీఐఓ వెంకటరమణ

నవతెలంగాణ-తుంగతుర్తి

జిల్లా వ్యాప్తంగా నిర్వహించే కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి,అధికారులు, ప్రజాప్రతినిధులు,ఆరోగ్య సిబ్బంది ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని డీఐఓ డాక్టర్ పెండెం వెంకటరమణ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వెలుగు సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ మేరకు 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ కంటి వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే కంటి వెలుగు వైద్యశిబిరం యొక్క లక్ష్యమన్నారు.ఈనెల 19న తుంగతుర్తి, తూర్పుగూడెం గ్రామపంచాయతీలలో ఉదయం 9 గంటలకు కంటి వెలుగు శిబిరం ప్రారంభించడం జరుగు తుందని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలన్నారు.ఈ కార్య క్రమంలో మండల వైద్యాధికారి నాగునాయక్, హెచ్ఈఓ సముద్రాల సూరి, పీహెచ్ఎన్ సైదమ్మ, ఎంఎల్. హెచ్.పి డాక్టర్ వాసవి, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్న, నర్సింహాచారి, యాదగిరి, డీఈఓలు సంధ్యారాణి, స్రవంతి, ఏఎన్ఎంలు భారతి, జయమ్మ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎగరని గాలిపటం

- కనిపించని సందడి
- నెట్లు, సెల్‌ఫోన్లకు పరిమితమైన యువత
- సంస్కృతీసంప్రదాయాలు కనుమరుగు
- కరోనా తర్వాత బోసిపోతున్న పండుగలు

నవతెలంగాణ-సూర్యాపేట

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఎగరాల్సిన గాలిపటాలు కనిపించక పోవడంతో ఆకాశం బోసిగా మారింది.ప్రతిఏడాది పండుగకు పది రోజుల ముందుగానే పట్టణం, గ్రామ ప్రాంతాల్లో పతంగుల సందడి నెల కొనేది. కానీ ఈ సంవత్సరం రోడ్ల తో పాటు ఆకాశం కూడా నిర్మానుష్యంగా మారింది.ఎక్కడ కూడా అరకొర తప్ప పతంగుల జాడ కనుమరుగైంది.ఈ వండుగ నాడు యువతతో పాటు చిన్నారులు కేరింతలు కొడుతూ రంగురంగుల పతంగులను గాలిలోకి ఎగరవేసి సరదా చేసేవారు. ఈ క్రమంలో ఆకాశంలో పతంగుల మధ్య యుద్ధ వాతావరణం ఏర్పడేది. ఎలాగైనా సరే తన పతంగితో అవతల పతంగి కి "పేంచ్ కట్" వేసి అది తెగిపోయే విధంగా మాంజా తో పోటీలు పడేవారు. యువత ఆకాశంపై దృష్టి కేంద్రీకరించి పతంగుల ఆటలో నిమగ్నమయ్యేవారు.ఈ క్రమంలో ఏదైనా పతంగి కింద పడుతున్న సందర్భంలో యువత కేరింతలు కొడుతూ తెగిన పతంగులు దక్కించుకునేందుకు రోడ్లపై ఉరుకులు పరుగులు పెట్టేవారు. తెగిన పతంగి చెట్టు చివరి న చిక్కిన బిల్డింగ్ పైన వద్ద, చివరకు విద్యుత్ తీగలకు చుట్టు కొని ఉన్న వాటిని దక్కించుకునేందుకు తాపత్రయ పడేవారు.ఈ క్రమంలో ప్రమాదాల బారినపడి మృత్యువాత పడ్డ సంఘటనలు కూడా చోటు చేసుకునేవి.కాగా రెండేండ్ల నుండి కరోనాతో పతంగుల జోష్ తగ్గింది.ఈ నేపథ్యంలో పతంగుల పండుగలో జోరు తగ్గింది.జిల్లా కేంద్రంలో చిన్న ,పెద్ద షాపులు కలిపి దాదాపుగా 60 పైగా ఉంటాయి. షాపులలో దుల్‌హనియా పతంగి ని 25 రూపాయలు, డోరిఅదా 15 రూపాయలు, డోరిబడ 20 రూపాయలు, ఫ్యాన్సీ పతంగి 30 రూపాయలు, సాదా కా పతంగి 15 రూపాయల చొప్పున వ్యాపారులు విక్రయిస్తున్నారు. చరకాలు 20 రూపాయల నుంచి 100 రూపాయలు వరకు ఉన్నాయి. అదేవిధంగా మాంజా 1 బిండల్ 500 రూపాయలు, గిటి 50 రూపాయలు కొంగ్రె దారాలు 20 నుంచి 70 రూపాయల వరకు విక్రయిస్తున్నారు.ఇది గాక చైనా పతంగులను 500 వరకు విక్రయించారు.

ప్రతి సంవత్సరం వ్యాపారస్తులు పతంగులతో అందుకు సంబంధించిన వస్తువులన్నిటినీ హైదరాబాద్‌లోని దూల్‌పేట్ ,చార్మినార్ వద్ద కొనుగోలు చేస్తారు.అక్కడి నుంచి తెచ్చిన సరుకుల పై 5,10 రూపాయల లాభంతో విక్రయిస్తారు. కాగా గతంలో షాపు దారులు 50వేల రూపాయల సరుకులను కొనుగోలు చేసి తెచ్చేవారు.10 రోజుల ముందుగానే పతంగుల సందడి ఉండడంతో మొదటి ట్రిప్‌లో తెచ్చిన సరుకంతా వెంటనే అయిపోయేది.ఆ తర్వాత మళ్ల రెండో ట్రిప్‌లో సరుకులు తెచ్చేవారు.ఈ విధంగా మూడుసార్లు పతంగుల సరుకులను విక్రయించి లాభాలు పొందే వారు. కాగా ప్రస్తుత పరిస్థితిలో చైనా మాంజాలు బ్యాన్ చేయడంతో పతంగుల సందడి తగ్గిందని వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. అదేవిధంగా ఫారెస్ట్ అధికారులు తనిఖీల పేరుతో వేధిస్తుండడంతో షాపుదారులు పతంగులు తేవడమె బంద్ చేశారు.కాగా ఈ క్రమంలో యువత కంప్యూటర్, నెట్‌లు, సెల్‌ఫోన్ల మాయాజాలంలో తేలిపోతున్నారు. దీంతో పతంగుల సందడి బోసిపోయింది.పండుగకు 10 రోజుల ముందుగా తెచ్చిన సరుకులు నేటికీ అమ్ముడు పోక ఇబ్బందులు పడుతున్నామని వ్యాపారులు పేర్కొంటున్నారు. గత 20 సంవత్సరాలలో నుంచి స్థానిక పెద్ద మజీద్,బోడ్రాయి బజార్,గ్రంథాలయం ఎదురుగా ఈద్గా రోడ్, తదితర ప్రాంతాల్లో పతంగులు విక్రయించే వారు. కాగా ఈ సంవత్సరం పతంగుల విక్రయాలు తగ్గి షాపులు వెల వెల పోతున్నాయి. ప్రస్తుతం యువతలో మార్పు రావడంతో సంస్కృతి,సంప్రదాయాలు, ఆచారాలు కనుమరుగు అవుతున్నాయని అందుకు పతంగుల పండుగ నిదర్శనం అని పలువురు పేర్కొంటున్నారు. సంక్రాంతి పండుగకు ముందు పెద్దలను అలరించే పతంగుల పండుగ నిరాశను మిగిల్చిందని వ్యాపారస్తులు, పెద్దలు అభిప్రాయపడుతున్నారు.

బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలో గ్రామపంచాయతీ తరపున సోమవారం వాలీబాల్,ముగ్గులపోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి గ్రామసర్పంచ్ బండ పద్మ పర్వతాలు, ఎంపీటీసీ బత్తుల నరేందర్‌రెడ్డి ఉపసర్పంచ్ కంతి మహేందర్ బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రచ్చ రామనర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ కుమార్,యూత్ ఆర్గనైజర్ లాలుప్రసాద్, గండికోట సంతోష్, ఆలకుంట్ల మురళి, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నారం గ్రామంలో చుక్కల దుప్పి మృతి

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఎన్నారం గ్రామ శివారులోని ముసుకు సుదర్శన్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో చుక్కల దుప్పి చనిపోయి ఉండడాన్ని గమనించిన రైతు స్థానిక గ్రామ సర్పంచ్ మెట్టు మహేందర్‌రెడ్డికి సమాచారం ఇచ్చారు. దీంతో సర్పంచ్ అటవీశాఖ అధికారులకు సమాచారం తెలియజేయడంతో అటవీశాఖ అధికారులు శ్రీనివాస్, శంకర్‌నాయక్ గ్రామానికి చేరుకొని చనిపోయి ఉన్న దుప్పిని పరిశీలించి, పంచనామ చేసి పోస్టుమార్టం నిర్వహించారు.అనంతరం గ్రామంలో ఖననం చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ శాంతిబాబు, గోపాలమిత్ర ముత్తయ్య, గ్రామస్తులు మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, బొక్క నవీన్‌రెడ్డి, బొక్క మల్లారెడ్డి, సల్ల రమేష్, లింగాల సత్తయ్య, సల్లయాదయ్య, కాదరిరవి పాల్గొన్నారు.

ఖమ్మం సభతో దేశ రాజకీయాల్లో పెనుమార్పులకు శ్రీకారం

నవతెలంగాణ-సూర్యాపేట

ఈ నెల 18 న ఖమ్మంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆవిర్భావ సభ దేశరాజకీయాల్లో మార్పును తీసుకొస్తుందని ఆ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. సోమవారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.నియోజకవర్గానికి 30 వేల మంది చొప్పున ఖమ్మం సభకు తరలివస్తున్నారని ఆయన తెలిపారు.జాతీయ నేతలు,ప్రగతిశీల నాయకులు హాజరవుతున్న ఈ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ బీజేపీ దుష్ట పాలనను తూర్పారబడతారన్నారు.బీజేపీ చేస్తున్న అరాచక పాలనకు చరమగీతం పాడేలా సమరశంఖం పూరిస్తారని తెలిపారు.

విజేతలకు బహుమతులు ప్రదానోత్సవం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలపరిధిలోని వెలువర్తి గ్రామంలో గల తెలంగాణ క్రీడా ప్రాంగణంలో వెల్వర్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు పల్లె నరేష్, గోగికార్ బన్సీలాల్ జ్ఞాపకార్థం నిర్వహించిన లోకల్ చాలెంజర్స్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతులను సోమవారం యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బైరు సైదులు గౌడ్, ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ మల్లం రమేష్, బహుమతి దాత పల్లె సత్యంలు ప్రదానం చేశారు. గెలుపొందిన నవోదయ, జై భీమ్ టీమ్ లకు నగదు తో కూడిన బహుమతులను అందజేశారు. అనంతరం గెలుపొందిన టీమ్ లు వారికి వచ్చిన నగదు బహుమతులను గ్రామానికి చెందిన క్రీడాకారుడు మల్లం శ్రీను అనారోగ్యంతో ఇబ్బందులు పడుతుండగా 16 వేల రూపాయలను హార్దిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కన్వీనర్ నాగిళ్ల యాదగిరి, కార్యనిర్వాహణ అధ్యక్షులు కూచమల్ల సుధాకర్, ఉపాధ్యక్షులు మల్లం నరేష్, ఎడవెల్లి నరసింహ, నాగిల్ల రాము, బోదాసు రాజు, బుంగమట్ల కృష్ణ, బూడిద రాజుకుమార్, చిత్రకంటి బాలరాజ్, ఉక్కుర్తి లక్ష్మణ్, ఎండి బాబుల్, మల్లం మహేష్, పల్లె మహేందర్, సాయి, బాలకృష్ణ, వినీత్, ఉదయ్, ఉపేందర్, దశరథ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో సోమవారం ఆలయ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన చింతకింది సత్యనారాయణ గుండెపోటుతో మరణించగా వారి కుటుంబానికి సంతాపం తెలిపారు.రూ.5 వేలు ఆర్థికసాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐదో వార్డు కౌన్సిలర్ సంఘ భూపతి, ఎలగందుల సురేష్, వడ్డేమాన్ కిషన్, సముద్రాల కల్పన తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌కు కలెక్టర్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ ఉదయపూర్ వారు ఎం.జి.ఎన్ ఫెలోస్ కోసం 'జిల్లాస్థాయిలో పబ్లిక్ పాలసీ, గవర్నెన్స్‌లో వినూత్న జోక్యాలు' అనే అంశంపై ఉపన్యాసం ఇవ్వడానికి కలెక్టర్ పమేలా సత్పతిని ఆదివారం ఆహ్వానించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'మహిళలు, పిల్లలలో విద్య, ఆరోగ్యం, వారి భద్రత కోసం జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలు' సీఎస్ఆర్‌తో చేపట్టిన వివిధ ప్రయోజిత కార్యక్రమాల ద్వారా ప్రజల జీవితాల్లో స్వల్ప మార్పులు తీసుకురావడం వంటి వివిధ అంశాలపై తన ప్రసంగం లో వివరించారు. ఉదయపూర్ ఐఐఎం డైరెక్టర్ ప్రొఫెసర్ అశోకబెనర్జీ, ప్రొఫెసర్ రాజేష్ అగర్వాల్ కార్యక్రమానికి హాజరయ్యారు. రాజస్థాన్, తెలంగాణ చెందిన సహచరులకు ముఖ్యమైన విజ్ఞానాన్ని అందించే సమాచారాన్ని అందించినందుకు వారు కలెక్టర్ పమేలా సత్పతికి ధన్యవాదాలు తెలిపారు.







పెన్‌పహాడ్‌లో...

కేంద్రంలో బీఆర్ఎస్ కీలకంగా మారనుంది

• మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కేంద్ర రాజకీయాలలో జాతీయస్థాయిలో బీఆర్ఎస్ పార్టీ రానున్న రోజుల్లో కీలకంగా మారనుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. స్వచ్ఛందంగా సమావేశానికి హాజరు కావాలన్నారు. ఈ సభకు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ముఖ్య కార్యకర్తలు హాజరవుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చిన్నబిన్నమైంది. కార్యకర్తలు, నాయకులు లేకుండా పోయారన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళ రవీందర్, హుజూర్నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, చిట్యాల అమర్నాథరెడ్డి, బెల్లంకొండ అమర్, పెండెం శ్రీను, చల్లా శ్రీలత రెడ్డి, తదితరులున్నారు.

పెన్‌పహాడ్:దేశ ప్రజల కోరిక మేరకే బీఆర్ఎస్ అని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. ఈనెల 18న ఖమ్మంలోని వీవీపాలెం వద్ద నిర్వహిస్తున్న బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్ ఆధ్వర్యంలో సోమవారం వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మామిడి అంజయ్య, పిఎసిఎస్ చైర్మన్లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం కొలనుపాక మధిర గ్రామమైన రాజనగరంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో సోమవారం చేరారు.ఈ సందర్భంగా ఐలయ్య పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ ఐలయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి కాంగ్రెస్‌లో చేరామని తెలిపారు.గ్రామంలో కేవలం కాంగ్రెస్ మాత్రమే ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్, ప్రధానకార్యదర్శి చాడ రాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమ్రాన్‌ఖాన్, వార్డు సభ్యులు రాజశేఖర్,కరుణ రాజు, పార్టీ నాయకులు వీర మల్లయ్య,జగతయ్య మహేష్ తదితరులు పాల్గొన్నారు..



ఘనంగా రామనర్సింహారెడ్డి పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

స్వాతంత్ర్య సమరయోధుడు నేరేడుచర్ల మాజీ సర్పంచ్ మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ చైర్మెన్ తాటికొండ రామనర్సింహారెడ్డి 99వ పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు రాంనర్సింహారెడ్డిని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ జయబాబు, మాజీ సర్పంచులు కొణతం సత్యనారాయణరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు,పేరబోయిన వీరయ్య, కొణతం సీతారాంరెడ్డి, పిడమర్తి రాజు, నర్సిరెడ్డి,లచ్చిరెడ్డి, వెంకన్న, సుందరయ్య,మహేష్ పాల్గొన్నారు.

నిజాయతీ చాటుకున్న కోదాడ ఆర్టీసీ డిపో సిబ్బంది

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో పది తులాల బంగారం, 2వేల నగదుతో ఉన్న బ్యాగును పోగొట్టుకున్న మహిళకు అందించి కోదాడ ఆర్టీసీ డిపో సిబ్బంది నిజాయితీ చాటుకున్నారు. సోమవారం కోదాడ ఆర్టీసీ బస్టాండ్‌లో ఓ మహిళ బ్యాగును వదిలి ఖమ్మం బస్సు ఎక్కింది. ప్రయాణించిన తర్వాత బ్యాగు పోగొట్టుకున్న విషయం గుర్తుకు వచ్చి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చింది. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు పట్టణంలోని ఆర్టీసీ డిపోకు వెళ్లి అధికారులను సంప్రదించగా సిబ్బందికి దొరికిన బ్యాగును ప్రయాణికురాలి భర్త పిట్టల కిరణ్‌బాబుకు మేనేజర్ సైదులు అందజేశారు. సిబ్బంది నిజాయితీని అభినందించారు.



బీసీలు రాజ్యాధికారం కోసం అడుగులు వేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

బీసీలు రాజ్యాధికార కోసం వడివడిగా అడుగులు వేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను, వైద్యాన్ని జాతీయం చేయాలన్నారు.పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు బకాయిలు విడుదల చేయాలని కోరారు.దేశంలో అత్యధిక జనాభా కలిగిన బీసీ రాజ్యాన్ని ఏలడంలో మాత్రం ఎంతో వెనుకబడి ఉన్నారన్నారు.బీసీలు ఇప్పటికైనా చైతన్యమై రాజ్యాధికారం కోసం పోరాడాలని బీసీలకు పిలుపునిచ్చారు. బీసీలకు జనాభా దామాషా ప్రాతిపదికన బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు రావులసత్యం, యల్లబోయిన సింహాద్రి ఉన్నారు.



బీఆర్ఎస్ ఖమ్మంబహిరంగసభను విజయవంతం చేయాలి

నవతెలంగాన-మఠంపల్లి

ఈనెల 18న ఖమ్మంలో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభజయప్రదం చేయాలని సీనియర్ నాయకుడు మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్యలు అన్నారు. సోమవారం మండలకేంద్రలో పార్టీ మండల, గ్రామ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ మొదటి బహిరంగసభను పొరుగునే ఉన్న ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ సభకు 4 రాష్ట్రాల సీఎంలు వస్తూన్నారని, వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలు, పాల్గొన్నారు.



ఘనంగా పూజలు

చివ్వెంల :మండలంలోని ఉండ్రుగొండ గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామిఆలయంలోధనుర్మాస సందర్భంగా గోదాకల్యాణం,పుష్యమాస స్వాతీనక్షత్రసందర్భంగా శ్రీదేవి, భూదేవీ సమేత లక్ష్మీనరసింహస్వామివారికల్యాణం అత్యంత వైభవంగా శ్రీమాన్ ఆరుట్ల రవికుమారా చార్యులు, అరవిందాచార్యులవార్ల ఆధ్వర్యంలో జరిగినవి, ఏకకాలంలో ,ఏకవేదికపై అరుదుగా జరిగేఈకార్యక్రమాన్ని భక్తులు అత్యధిక సంఖ్యలో ఫాల్గొని చూసితరించారు.సుమారు 300ల మంది భక్తులు తీర్థ,అన్నప్రసాదాలు స్వీకరించి శ్రీస్వామివారి కృపకు పాత్రులయ్యారు.

బీఆర్ఎస్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆర్వపల్లి

ఈనెల 18 న ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ సన్నాక సమావేశం విజయవంతం చేయాలని టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మె రిశెట్టి ఉపేందర్ అన్నారు...బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం తర్వాత జరిగే మొదటి సభ కావడంతో, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ నాయకులు పాల్గొననున్నార పార్టీ చేస్తున్న మంచి కార్యక్రమాలను చూసి ఈరోజు జిల్లా నాయకులు శ్రీ మొరిశెట్టి ఉపేందర్ గారి సమక్షంలో చేరారు,సురు సత్తనారి,బొబ్బలి వీరయ్య,వాడపెల్లి రమేష్ లను పార్టీ కండువలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అంతకుముందు గ్రామంలో ప్రత్యేక ర్యాలీ కార్యక్రమంలో నిర్వహించారు. గ్రామ స్థానిక సర్పంచ్ కుంభం ఉషారాణి నాగరాజు,పొన్నా హరిప్రసాద్,కోటమర్తి మల్లయ్య, పెద్ది శ్రీను,కుంభం సోమయ్య, కొప్పుల సోమిరెడ్డి,కుంభం నాగరాజు, నిమ్మల యాదయ్య,బొమ్మరబోయిన వెంకన్న,నర్సింగ వెంకన్న, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ముగిసిన క్రికెట్ పోటీలు

నవతెలంగాణ-కోదాడరూరల్

అనంతగిరి మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోదాడ నియోజవర్గ స్థాయి క్రికెట్ పోటీలు సోమవారంతో ముగిసాయి. గత నాలుగు రోజులుగా సాగిన కత్రం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో మొదట బహుమతి కోదాడ, ద్వితీయ బహుమతి సాలార్జింగ్ పేట,తృతీయ బహుమతి కోమరబండ టీములు గెలుపొందాయి. గెలుపొందిన టీములకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు పోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వర్లు, కత్రం చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కత్రం శ్రీకాంత్ రెడ్డి, కత్రం కిరణ్‌కుమార్ రెడ్డి, కిషోర్ రెడ్డి, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సన్మానం

నవతెలంగాణ-చివ్వెంల

మండలపరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో యాదవుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ లింగమంతుల స్వామి ఆలయ నూతన కమిటీ చైర్మెన్ కోడి సైదులుయాదవ్, ధర్మకర్తలు జటంగి వెంకటేశ్వర్లుయాదవ్,కాస శ్రీనివాస్‌యాదవ్,మెంతబోయిన వెంకన్నయాదవ్,చింతకాయల జానయ్యయాదవ్‌ను సన్మానం చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవసంఘం గ్రామ సర్పంచ్ వీరబోయిన మల్లేష్‌యాదవ్, పెద్దగొల్ల బయ్యవెంకన్న,బయ్య చిన్నపుల్లయ్య,మున్న సైదులు, వీరబోయిన సైదులు,దండ సతీష్, వీరబోయినసందీప్, పేర్ల మల్లేష్, ఉప్పుల సైదులు,జటంగి శ్రీనాథ్ యాదవ్,వీరబోయిన మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.